


ఈసారీ..





పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా ఏదుల వద్ద నిర్మాణంలో ఉన్న పనులు(ఫైల్)



- కేంద్ర బడ్జెట్‌లో ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టుల ప్రస్తావన కరువు
- ఊసేలేని బెంగళూరు- హైదరాబాద్ మధ్య పారిశ్రామిక కారిడార్
- ఎలివేటెడ్ కారిడార్, జాతీయ రహదారి 44 విస్తరణకు నిధులేవి?
- ఎస్‌హెచ్‌జీల్లో మహిళలకు, వర్తకులకు క్రెడిట్ కార్డులతో ఉపయోగం
- ఉద్యోగులకు ఊరటనిచ్చేలా.. రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు
- నవోదయ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు ఈసారి కూడా లేనట్లే..

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్న కేంద్ర బడ్జెట్ ఈసారి కూడా ఉసూరుమనిపించింది. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ప్రత్యేక హోదా లేదా నిధుల కేటాయింపు ప్రస్తావన లేకుండా పోయింది. అలాగే కీలకంగా భావించిన కేంద్రీయ విద్యాలయాలు, కొత్త జిల్లాల్లో నవోదయ పాఠశాలలు, నారాయణపేట జిల్లాలో సైనిక్ స్కూల్ ప్రస్తావన కూడా లేదనేది సుస్పష్టమవుతోంది. ఇక దేశంలోనే అతిపెద్ద జాతీయ రహదారి అయిన ఎన్‌హెచ్ 44ను విస్తరించాలనే ప్రతిపాదన చాలాకాలంగా ఉంది. దీనిపై ట్రాఫిక్ సమస్య ఎక్కువ అవుతుండటం ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి బెంగళూరు వరకు 12 లేన్లుగా విస్తరించేందుకు ప్రతిపాదనలు పెట్టాలని గతంలో ఆర్‌అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. కేంద్రానికి కూడా ఈ మేరకు ప్రతిపాదనలు పంపినప్పటికీ.. ఈ బడ్జెట్‌లోనూ నిధుల కేటాయింపుపై ప్రత్యేక ప్రస్తావన లేదు. ఇక నల్లమల అభయారణ్యం మీదుగా శ్రీశైలం వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి డీపీఆర్ ఇప్పటికే రెడీ అయ్యింది. ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తుందని ఆశించినప్పటికీ.. నిరాశే ఎదురైంది. అయితే కొన్ని వేతన, మధ్య తరగతి జీవులకు ఊరట కలిగించే అంశాలు బడ్జెట్‌లో ఉండటం కలిసొచ్చే అంశంగా చెప్పవచ్చు. రైల్వేలకు కేటాయింపులు ఏ మేరకు దక్కాయనే విషయం మరో రెండు రోజులు ఆగితే కానీ తెలిసే అవకాశం లేదు. ఇప్పటికే ఇక్కడ రెండు రైల్వేలైన్లు ఎఫ్‌ఎల్‌ఎస్ పూర్తి చేసుకుని రెడీగా ఉండగా.. వాటికైనా మోక్షం కలుగుతుందా? లేదా అనేది వేచి చూడాలి.



ఎస్‌హెచ్‌జీలకు క్రెడిట్ కార్డులు..

పట్టణ పేదలు, మహిళా సంఘాల సభ్యులు, వీధి వ్యాపారులు, వర్తకులకు రూ.30 వేల పరిమితితో క్రెడిట్ కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు

(మిగతా 8లో..)

పాలమూరులో ఊర్వశి రౌతేలా సందడి



రిబ్బన్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం

ఫొటోకు ఫోజిచ్చిన ఊర్వశి రౌతేలా



- సౌత్‌ఇండియా షాపింగ్‌మాల్ ప్రారంభించిన సినీనటి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పాలమూరు, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ పట్టణంలో సినీ నటి ఊర్వశి రౌతేలా శనివారం సందడి చేశారు. పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన సౌత్‌ఇండియా షాపింగ్‌మాల్ 39వ బ్రాంచ్ ప్రారంభోత్సవంలో ఊర్వశి రౌతేలా, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేయగా, ఊర్వశి రౌతేలా జ్యోతి ప్రజ్వలన చేశారు. సంస్థ డైరెక్టర్లు సురేశ్‌సేర్ల, అభినయ్, రాకేశ్, కేశవ్ వారికి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ తరహాలో పాలమూరు ప్రజలకు తక్కువ ధరల్లో నాణ్యమైన వస్త్రాలను అందించే షాపింగ్ మాల్ ఇక్కడ ఏర్పాటు చేయడం శుభ పరిణామమని చెప్పారు. నటి ఊర్వశి రౌతేలా మాట్లాడుతూ సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ అంకిత భావానికి, ప్రత్యేకతకు నిదర్శనమన్నారు. జిల్లా ప్రజలు కోరుకునే నాణ్యత, నవ్యత, అభిరుచికి తగ్గట్లుగా చీరలు, దుస్తులు అందుబాటులో ఉంటాయన్నారు. పెళ్లిళ్ల సీజన్‌లో అద్భుతంగా కనిపించేందుకు అత్యుత్తమ కలెక్షన్స్ సిద్ధం చేసినట్లు తెలిపారు. పెళ్లి కుమార్తెల కోసం మగ్గాలపై నేసిన చీరలు ప్రత్యేకమని, పెళ్లి కుమారుల కోసం ఎత్నిక్‌వేర్ గురించి ఎంతచెప్పినా తక్కువేనని అన్నారు. అన్ని వర్గాల వారిని అలరించేలా, సరసమైన ధరలకు దుస్తులు అందుబాటులో ఉన్నాయన్నారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా కాస్ట్ టు కాస్ట్ అమ్మకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, షబ్బీర్ అహ్మద్, కౌన్సిలర్ రాంలక్ష్మణ్‌లు పాల్గొన్నారు.



సినీ నటిని చూడటానికి తరలొచ్చిన అభిమానులు

రైతుల ఆత్మహత్యాయత్నం

- కల్వకుర్తి, నంద్యాల రహదారికి భూసేకరణపై నిర్వాసితుల ఆందోళన
- సర్వే చేయొద్దంటూ పురుగుల మందు తాగేందుకు ప్రయత్నం
- ఒంటిపై డీజిల్ పోసుకునేందుకు మరో రైతు యత్నం



తాడూరులో బైపాస్ రోడ్డు కోసం పోలీస్ బందోబస్తు మధ్య చేస్తున్న సర్వే



పురుగుల మందు తాగుతుండగా శేఖర్‌ను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

తాడూరు, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : జాతీయ రహదారికి భూములిచ్చేదిలేదని ఇద్దరు రైతులు ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన నాగర్‌కర్నూలు జిల్లా తాడూరు మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకున్నది. కొన్ని రోజులుగా కల్వకుర్తి, నంద్యాల 167కే జాతీయ రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నా యి. ఇందులో భాగంగా నాగర్‌కర్నూలు జిల్లా తాడూరు మండల కేంద్రం నుంచి కాకుండా రెండున్నర కిలోమీటర్ల రోడ్డును బైపాస్‌తో నూతనంగా చేపట్టాలని భూసేకరణ చేస్తున్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి మూడు అలైన్‌మెంట్లను సర్వే చేయగా తాడూరుకు తూర్పు భాగంలో ఉన్న అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు. దీంతో రెండున్నర కిలో మీటర్ల రహదారిలో 800 మీటర్ల మేర ఉన్న 20 ఎకరాలు సేకరించే పరిస్థితి ఉన్నది. అందులో కాశన్న, సత్తి, కుర్మయ్య, శేఖర్ అనే రైతులు సర్వం కోల్పోతున్నామంటూ తరచూ సర్వేయర్ల వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగానే శనివారం బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి నాగర్‌కర్నూల్ ఆర్డీవో సురేశ్, డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు, రెవెన్యూ శాఖ సిబ్బంది భారీ బందోబస్తుతో జాతీయ రహదారికి సంబంధించి భూముల సర్వే చేపట్టారు. ఇంతలోనే భూనిర్వాసితులమవుతానని శేఖర్ అనే రైతు పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా, కురుమూర్తి అనే రైతు ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేశాడు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో సీఐ కనకయ్య, తహసీల్దార్ కిరణ్మయి, పోలీసులు, సర్వేయర్లు, జాతీయ రహదారుల అధికారులు పాల్గొన్నారు.

పల్లీ రైతుకు మద్దతు ధర కల్పించాలి

- బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుకు పెద్దపీట
- అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్
- గద్వాల మార్కెట్ యార్డులో వేరుశనగ కొనుగోలును పరిశీలించిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



గద్వాల వ్యవసాయ మార్కెట్‌లో పల్లీ రైతుతో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

గద్వాల/గద్వాల న్యూటౌన్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేయూతనివ్వడంలో విఫలం అయ్యిందని, పల్లీ రైతులకు మద్దతు ధర కల్పించాలని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం గద్వాల వ్యవసాయమార్కెట్‌లో పల్లీ కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులకు లభిస్తున్న ధరను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ అసమర్థత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విధిలేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 412 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న విషయం తెలిసిందేనన్నారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని అన్నారు. వేరుశనగకు మద్దతు ధర రూ.6,783 ఉంటే వ్యాపారులు రూ. 3, 4 వేలలోపే ధర చెల్లిస్తుండటంతో రైతులు పెట్టుబడి కూడా రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంటే మద్దతు ధర కంటే మరో రూ. 3 నుంచి రూ. 4 వేల అధికంగా రైతులకు లాభం వచ్చేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు, నాగర్‌దొడ్డి వెంకట్రాములు, పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి, పటేల్ జనార్ధన్‌రెడ్డి, గంజిపేట రాజు, కుర్వ పల్లయ్య, తిరుమలేష్, బీచుపల్లి, టవర్ మక్బూల్ తదితరులు ఉన్నారు.

నిఘా నీడలో ఇంటర్ ప్రాక్టికల్స్



- మాస్ కాపీయింగ్‌కు చెక్
- రేపటి నుంచి 22 వరకు పరీక్షలు



సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన వనపర్తిలోని ఓ పరీక్ష కేంద్రం

వనపర్తిరూరల్/నాగర్‌కర్నూల్ టౌన్/మహబూబ్‌నగర్ విద్యావిభాగం/గద్వాల, ఫిబ్రవరి1 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు చెక్ పెట్టేందుకు విద్యాశాఖ ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా ఈ ఏడాది ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు నిఘా నీడలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షల్లో మార్కులు అధికంగా వస్తున్నాయనే ఆరోపణలకు చెక్ పెట్టేందుకు పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది. వీటిని ఇంటర్ ఎగ్జామ్ బోర్డు హైదరాబాద్‌కు అనుసంధానం చేస్తారని అధికారుల ద్వారా తెలిసింది. పరీక్షలు నిర్వహించే తీరును అక్కడి నుంచి పర్యవేక్షించనున్నారు. ఏవైనా అక్రమాలు జరిగినట్లు వారి దృష్టిలో సంబంధిత కళాశాల యజమానులపై చర్యలు తీసుకోనున్నారు.

సోమవారం నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. నేటి నుంచి 22 వరకు ఉదయం, మధ్యాహ్నం సమయాల్లో నాలుగు విడతల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తారు. మొదటి విడత 3వ తేదీ నుంచి ఏడో తేదీ వరకు, రెండో విడత 8వ తేదీ నుంచి 12వ తేదీ వరకు, మూడో విడత 13 నుంచి 17 వరకు, నాలుగో విడత 18 నుంచి 22 వరకు నిర్వహించనున్నారు.

వనపర్తి జిల్లావ్యాప్తంగా 41 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం జనరల్ 4,104 (ద్వితీయ సంవత్సరం) మంది, ఒకేషనల్ 2,487 (ప్రథమ, ద్వితీయ సంవత్సరం) మంది విద్యార్థులు పరీక్షలకు

(మిగతా 8లో..)



స్వామివారి దర్శనం కోసం క్యూలైన్‌లో నిలబడిన భక్తులు

మార్మోగిన హనుమాన్ నామస్మరణ

- ముగిసిన ఊర్కొండపేట అభయాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు 8
- చివరి రోజు పోటెత్తిన భక్తులు

ప్రత్యేక పాలనకు ఏడాది

- గ్రామ పంచాయతీల్లో పరిష్కారం కాని సమస్యలు 8

ఆపరేషన్ స్మైల్

- 11వ విడతలో జిల్లా వ్యాప్తంగా 71 మంది బాల కార్మికులకు విముక్తి
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి క్రైం, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : ఆపరేషన్ స్మైల్ 11 విడతలో భాగంగా వనపర్తి జిల్లా వ్యాప్తంగా 71 మంది బాలకార్మికులకు విముక్తి కల్పించామని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. ఆపరేషన్ స్మైల్ ముగింపు సందర్భంగా ఆ బృందం సభ్యులు శనివారం ఎస్పీని జిల్లా పోలీసు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... బాల కార్మికులకు విముక్తి కల్పించేందుకు ఏడాదిలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. తప్పిపోయిన, వదిలేసిన, వివిధ రకాల బాల కార్మికులను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడం, స్టేట్ హోమ్‌కు పంపించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది, వివిధ శాఖల సమన్వయంతో 69 మంది బాలురు, ఇద్దరు బాలికలు, మొత్తం 71 మంది బాల కార్మికులను విముక్తి చేసి పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. పనిలో పెట్టుకున్న ఎనిమిది మందిపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

స్పోర్ట్స్ బాక్స్

దేశానికి ప్రాతినిధ్యం వహించాలి

» మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



కరాటే అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మాస్టర్లు, నాయకులు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లా విద్యార్థులు ఒలింపిక్ క్రీడల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. విశాఖపట్టణంలో ఈ నెల ఆరు నుంచి తొమ్మిదవ తేదీ వరకు అంతర్జాతీయ కరాటే పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలకు వెళ్తున్న కింగ్‌షోటోకాన్ డూ ఇండియా విద్యార్థులను శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటి విజేతలుగా నిలువాలన్నారు. ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. క్రీడాకారులకు మహబూబ్‌నగర్ విద్యానిధి నుంచి రూ.25 వేలు ఆర్థికసాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ పోటీల్లో సాయిప్రణీత్, హుజేఫా, మారియాబేగం, సాబేర్‌పాషా, హుమేరబేగం, హఫన్నబేగం, నిఖిల్, సూఫియాన్‌అలీ పాల్గొననున్నట్లు కింగ్‌షోటోకాన్ ఫౌండర్ జహంగీపాషా ఖాద్రీ తెలిపారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, డీఈఐవో కౌసర్‌జహాన్, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, కింగ్‌షోటోకాన్ ప్యాట్రన్ లక్ష్మణ్, జహంగీర్ పాషా ఖాద్రీ, వైస్ చైర్మన్ చెన్నవీరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రఫిక్‌పటేల్, కోశాధికారి తిరుతపయ్య, నాయకులు జకీ, సాదుల్లా, ఫయాజ్, నాజియ, అంజనేయులు, షోయెబ్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి టోర్నీకి రిషి విద్యార్థులు



రగ్బీ రాష్ట్ర స్థాయి టోర్నీకి ఎంపికైన విద్యార్థులు శ్రీనివాస్, చరణ్‌లతో ప్రిన్సిపాల్ వెంకటరమణ, డైరెక్టర్ పూజిత

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : రగ్బీ రాష్ట్ర స్థాయి టోర్నీలో పాల్గొనే జిల్లా జట్టుకు న్యూరిషి విద్యార్థులు శ్రీనివాస్, చరణ్ ఎంపికయ్యారు. ఆదిలాబాద్ జిల్లా, మంచిర్యాలలో ఆదివారం నుంచి నిర్వహించనున్న టోర్నమెంట్‌లో వారు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో శనివారం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాఠశాల చైర్‌పర్సన్ చంద్రకళ వెంకటయ్య, డైరెక్టర్లు మోహన్‌రెడ్డి, శిరీష, ప్రవీణ్ కుమార్, సాయి సుశాంత్ కృష్ణ, ప్రిన్సిపాల్ వెంకటరమణ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు తాము అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ విష్ణుకాంత్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ సారీ..

కేంద్ర బడ్జెట్‌లో ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టుల ప్రస్తావన కరువు

(7వ పేజీ తరువాయి)

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగం సందర్భంగా ప్రకటించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 41,684 స్వయం సహాయక సంఘాలు ఉండగా.. ఇందులో 4.27 లక్షల మంది సభ్యులు ఉన్నారు. అందరూ బీపీఎల్ వర్గాలకు చెందిన వారే. ఏదైనా ఇబ్బందులు తలెత్తినప్పుడు ఈ క్రెడిట్ కార్డులను ఉపయోగించుకుని మహిళలు రూ.30 వేల వరకు ఖర్చు చేసుకుని, తిరిగి ఒకేసారి లేదా నెలవారీ వాయిదాలుగా చెల్లించుకునే వెసులుబాటు లభించనుంది. అలాగే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన చాలామంది ప్రజలు హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో గిగ్ వర్కర్లుగా పని చేస్తున్నారు. ప్రముఖ డెలివరీ సంస్థలైన స్విగ్గి, జొమాటో, అమేజాన్, ఫ్లిప్‌కార్ట్, ఇతర డెలవరీ సంస్థల్లో పనిచేస్తుండగా, ఇప్పటివరకు వీరి భద్రకు ఎలాంటి చట్టాలు లేవు. అయితే ఈ గిగ్ వర్కర్లకు శ్రమ్ పోర్టల్ ద్వారా గుర్తింపు కార్డులు పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వ గుర్తింపు లభిస్తుంది. అలాగే ఆరోగ్య బీమా కూడా అందజేయాలని బడ్జెట్‌లో ప్రస్తావించడం శుభపరిణామంగా చెప్పవచ్చు. పీఎం ఆవాస్ యోజన కింద నిధులు కేటాయించడం కూడా తెలంగాణకు కలిసి వచ్చే అవకాశం ఉంది. సొంతగా ఇళ్ల నిర్మించుకుని బ్యాంకుల్లో రుణాలు పొందే వారికి రూ. 2.65 లక్షల వరకు లబ్ధి చేకూరనుంది. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి కూడా ఈ స్కీం నిధులు ఉపయోగపడే అవకాశం ఉంది.

వేతన జీవులకు ఊరట..

కేంద్ర ప్రభుత్వం పన్ను విధానం, వస్తువులపై జీఎస్టీ స్లాబులతో కొద్దికాలంగా పేద, మధ్య తరగతి, మరీ ముఖ్యంగా వేతన జీవుల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. తమ నుంచి ఎక్కువగా పన్ను దోపిడీ జరుగుతోందని, ట్యాక్స్ టెర్రరిజానికి కేంద్రం పాల్పడుతుందంటూ పలువురు ఆరోపించారు. సోషల్ మీడియాలో పాప్‌కార్న్ ట్యాక్స్‌పై పెద్ద ఎత్తున చర్చ కూడా జరిగింది. అయితే ప్రతీసారి తమకు ఊరట దక్కుతుందని వేతన జీవులు ఆశపడి.. బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావన చూసి ఉసూరుమంటున్న పరిస్థితి ఉండేది. అయితే గత బడ్జెట్‌తో పోల్చితే వేతన జీవులకు కొంత మేర ఊరట లభించిందని చెప్పొచ్చు. వ్యక్తిగత ఆదాయం రూ.12 లక్షలలోపు ఉంటే వారికి పూర్తి ఆదాయపన్ను మినహాయింపును ప్రకటించింది. స్టాండర్డ్ డిడక్షన్‌తో కలుపుకుంటే అది రూ.12.75 లక్షలుగా ఉంటుంది. దీంతో పేద, మధ్య తరగతి వర్గాలకు దాదాపు ఏడాదికి రూ.70 వేల వరకు ఊరట లభించనుంది. ఉమ్మడి జిల్లాలో దాదాపు 60 వేల మంది వరకు ఉద్యోగులకు దీనివల్ల లబ్ధి చేకూరే అవకాశం ఉంది. అదే సమయంలో ఉద్యోగులు చాలా కాలంగా సీపీఎస్ రద్దు కోసం పోరాడుతున్నారు. ఈ సీపీఎస్ స్కీం వల్ల షేర్ మార్కెట్‌లో పెట్టుబడుల వల్ల నష్టాలు వస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. ఈసారి కూడా సీపీఎస్‌పై ఎలాంటి ప్రకటన చేయలేదు. అలాగే ప్రతీ జిల్లా కేంద్రం ఆస్పత్రిలో డే కేర్ క్యాన్సర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించగా.. ఇప్పటికే ఉమ్మడి పాలమూరులోని అన్ని జిల్లాల్లో జీజీహెచ్‌లు ఉన్నందున కచ్చితంగా ఈ సెంటర్‌లు ఉంటాయి. అయితే చాలాచోట్ల ఈ డే కేర్ క్యాన్సర్ సెంటర్లలో సేవలు అందడం లేదని ఫిర్యాదులు ఉన్నాయి. దీన్ని స్ట్రీమ్‌లైన్ చేయాల్సి ఉంటుంది.

బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారు



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు దక్కింది ఏమీ లేదు. రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారు. ప్రత్యేక నిధులు తెస్తామని గొప్పలు చెప్పే ఎంపీలు, బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగితే నోరు మెదపడంలేదు. బడ్జెట్ కేవలం అంకెల గారడీ తప్ప రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు.

\- జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి, ఎమ్మెల్యే, జడ్చర్ల

పేద, మధ్య తరగతులపై భారం



కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేద, మధ్య తరగతి కుటుంబాలపై భారం వేసింది. బడ్జెట్ పేదల పక్షాన లేదు. వారికి ఇబ్బందులు కల్గించేలా ఉంది. ప్రతీ ఏడాది లాగానే ఈ సంవత్సరం కూడా నిరుత్సాహం కలిగించింది. కేటాయింపుల్లో రాష్ట్రంపై వివక్ష చూపించడం విడ్డూరంగా ఉంది. ఇలాంటి బడ్జెట్ వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగమూ లేదు.

\- బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే, గద్వాల

మధ్య తరగతి, ఉద్యోగులకు ఊరట



మధ్య తరగతి, ఉద్యోగులకు రూ.12 లక్షల ఆదాయం వరకు పన్ను లేకపోవడం వల్ల కొంత ఊరట కలిగించింది. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా మూడు లక్షల నుంచి ఐదు లక్షల రూపాయల వరకు రుణపరిమితిని పెంచడం వల్ల రైతులకు మేలు కలుగుతుంది. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రం పేరు కూడా లేకపోవడం ప్రజలను నిరాశకు గురిచేసింది.

\- పరశురాం, ఆర్థిక శాస్త్ర అధ్యాపకుడు, కోస్గి జూనియర్ కళాశాల

నిధులు రాబట్టడంలో రేవంత్ సర్కార్ విఫలం



కేంద్రం నుంచి నిధులు రాబట్టడంలో రేవంత్ సర్కార్ విఫలమైంది. ఏడాదిలో 30 సార్లు ఢిల్లీకి వెళ్లిన సీఎం ఏం సాధించారో ప్రజలకు చెప్పాలి. ఇద్దరు కేంద్ర మంత్రులు సహా ఎనిమిది మంది ఎంపీలు ఉండి ఏం సాధించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో వ్యవసాయ రంగం కుదేలయ్యింది. ఎరువులపై సబ్సిడీని తగ్గించడం రైతులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

\- నిరంజన్‌రెడ్డి, మాజీ మంత్రి, వనపర్తి

తెలంగాణపై చిన్నచూపు



తెలంగాణపై కేంద్రం చిన్న చూపు చూసింది. ఢిల్లీ, బిహార్ రాష్ట్రాలపైనే ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలున్నా ఉపయోగం సున్నా. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటనపై మాట్లాడిన కిషన్ రెడ్డి, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఏ పార్టీ ప్రాముఖ్యత ఇచ్చిందో చెప్పాలి. వ్యవసాయ, ఆహార సబ్సిడీలు తగ్గించి వ్యవసాయ రంగంపై తమకు చిత్తశుద్ధి లేదని నిరూపించుకున్నది.

\- మేఘారెడ్డి, ఎమ్మెల్యే, వనపర్తి


పాలమూరు జిల్లాకు మళ్లీ మోసం



కేంద్ర ప్రభుత్వం పాలమూరు జిల్లాను మళ్లీ మోసం చేసింది. బడ్జెట్ కేటాయింపుల్లో ఉమ్మడి జిల్లాకు ఒరిగింది శూన్యం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందన్న కుత్రతో కేంద్ర ప్రభుత్వం మొండి చెయ్యి చూపింది. రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నా, జిల్లా ఎంపీ డీకే అరుణ, రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు ఏం చేస్తున్నారు.?

\- జి.మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్యే, దేవరకద్ర

పేదలు, మధ్య తరగతికి లక్ష్మీ కటాక్షం



పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలు, మధ్య తరగతికి లక్ష్మీ కటాక్షం. ఉద్యోగులు, ప్రజలకు ఈ బడ్జెట్ ద్వారా పెద్ద ఊరట లభించింది. ఆదాయపు పన్ను విషయంలో స్లాబ్ రేట్లను తగ్గిస్తూ 12లక్షల వరకు నో టాక్స్ రిలీఫ్ అందించడం శుభపరిణామం. అని తెలిపారు. ఇది భారత అభివృద్ధికి విజన్‌తో కూడుకున్న బడ్జెట్.

\- నాగురావు నామాజీ, బీజేపీ రాష్ట్ర నాయకుడు

ఉద్యోగులకు అనుకూలం



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26కు సంబంధించిన 50.65 లక్షల కోట్ల ఆర్థిక బడ్జెట్ ఉద్యోగస్తులతో పాటు మధ్యతరగతి, వ్యవసాయ అనుబంధ సంస్థలకు అనుకూలంగా ఉంది. కొత్త ఆదాయం పన్ను విధానంలో రూ. 12.75 లక్షల పన్ను లేకపోవడం ఉద్యోగులకు ఉపశమనం కలిగిస్తోంది. విద్య, ఆరోగ్యానికి కూడా బడ్జెట్ ఉపయోగపడేలా ఉంది.

\- కృష్ణ, ప్రిన్సిపాల్, ఆర్థికశాస్త్ర అధ్యాపకుడు, గద్వాల

పరిశోధనలకు పెద్ద పీట



ఆదాయ పరిమితి పెంపుపై వేతన జీవులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్ఎస్ఎమ్ఈ ద్వారా ఉపాధి కల్పనకు, పీయం రీసర్ఛ్ ఫెలోషిప్ ద్వారా పరిశోధనలకు ఇరవై వేల కోట్ల రూపాయలు కేటాయించి పెద్దపీట వేశారు. గత సంవత్సరంతో పోలిస్తే నాలుగు శాతం రాబడి ఆదాయంలో వృద్ధి రేటును సాధించాం. గ్రామీణాభివృద్ధికి, ఆరోగ్య రంగానికి సముచిత ప్రాధాన్యం కల్పించారు.

\- డాక్టర్ మద్దెని వెంకటేశ్, అసిస్టెంట్ ప్రొఫెసర్, పీయూ

రక్షణ రంగానికి అధిక ప్రాధాన్యం



కేంద్ర బడ్జెట్‌లో రక్షణ రంగానికి అధిక ప్రాధాన్యం లభించింది. గ్రామీణ వైద్యం, విద్యా రంగాలకు కేటాయింపులు స్వల్పంగా పెరిగాయి. మొట్టమొదటి సారి ఐదు లక్షల మంది మహిళలకు, ఎస్సీ, ఎస్టీ వ్యవస్థాపక పెట్టుబడిదారులకు రెండు కోట్ల రూపాయలు ఇవ్వడం వల్ల ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. మెడికల్ సీట్లు, జాతీయ విద్యా సంస్థలలో సీట్ల పెంపుతో విద్యార్థులకు ప్రయోజనం.

\- డాక్టర్ బీవీ రాఘవేందర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, పీయూ

అమ్మవారి వార్షికోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం



సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం పలుకుతున్న సంపత్ కుమార్

అలంపూరు, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 3వ తేదీన వసంత పంచమి జోగులాంబ అమ్మవారి వార్షికోత్సవం సందర్భంగా ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ కొంకల నాగేశ్వర్ రెడ్డి, పాలక మండలి సభ్యులతో కలిసి శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివాసంలో ఆహ్వాన కరపత్రాన్ని అందించి వార్షికోత్సవాలకు రావాలని కోరారు. ఈవో పురేందర్ కుమార్, ఉప ప్రధాన అర్చకుడు, ఎక్స్ అఫిసియో సభ్యుడు డీ ఆనంద్ శర్మ, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదిలో సెల్‌ఫోన్ వాడితే చర్యలు

\- జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్

\- రెండు సెల్‌ఫోన్లు సీజ్ చేసిన డీఈవో



గగ్గలపల్లి ప్రాథమిక పాఠశాలలో హాజరు రిజిస్టరును పరిశీలిస్తున్న డీఈవో రమేష్‌కుమార్

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : పాఠశాల తరగతి గదిలో ఉపాధ్యాయులు సెల్‌ఫోన్‌లను ఉపయోగిస్తే చర్యలు తప్పవని డీఈవో రమేష్ కుమార్ ఉపాధ్యాయులను హెచ్చరించారు. శనివారం నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని గగ్గలపల్లి ప్రాథమిక పాఠశాలను డీఈవో ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదిలో విద్యాబోధన చేయకుండా సెల్‌ఫోన్ ఉపయోగిస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులను డీఈవో గుర్తించి వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాటిని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ తరగతి గదిలో సెల్‌ఫోన్లు ఉపయోగిస్తూ విద్యాబోధనపై ప్రభావం పడుతుందన్న అంశంపై రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులు గతంలో స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని ఉపాధ్యాయులకు డీఈవో గుర్తు చేశారు. జిల్లాలో ఇకనుంచి ఏ పాఠశాలలోనైనా తరగతి గదుల్లో ఉపాధ్యాయులు సెల్‌ఫోన్లు ఉపయోగించడం నిషేధమని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధ్యాయులు వారి సెల్‌ఫోన్లను నిత్యం ప్రధానోపాధ్యాయుడి కార్యాలయంలోనే ఉంచాలని, పాఠశాల అంశాలకు సంబంధించి సెల్‌ఫోన్ వినియోగించాల్సి వస్తే అది కేవలం ప్రధానోపాధ్యాయుడి గదిలోనే వినియోగించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఈ విషయాన్ని గమనించి తరగతి గదిలోకి సెల్‌ఫోన్లు తీసుకెళ్లొదని డీఈవో కోరారు. ఆయన వెంట మండల విద్యాధికారి భాస్కర్‌రెడ్డి, డీఈవో కార్యాలయ సూపరింటెండెంట్ నాగేందర్ పాల్గొన్నారు.

నిఘా నీడలో ఇంటర్ ప్రాక్టికల్స్

» మాస్ కాపీయింగ్‌కు చెక్

» రేపటి నుంచి 22 వరకు పరీక్షలు

(7వ పేజీ తరువాయి..)

హాజరు కానున్నారు. జనరల్ విభాగంలో ఎంపీసీ విద్యార్థులు 2,234 మంది, బైపీసీ విద్యార్థులు 1,870 మంది ఉన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 43 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. జనరల్ 38, ఒకేషనల్ 5 కేంద్రాలు ఏర్పాటు చేశారు. జనరల్ విద్యార్థులు 2,882 మంది(ద్వితీయ సంవత్సరం), ఒకేషనల్ విద్యార్థులు - 1,412 మంది (ప్రథమ మరియు ద్వితీయ సంత్సరం) హాజరు కానున్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా 49 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో జనరల్ 36, ఒకేషనల్ 13 కేంద్రాలు ఉన్నాయి. మొత్తం 12,109 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. జనరల్ 8,392 మంది (ద్వితీయ సంవత్సరం), ఒకేషనల్ 3,717 మంది (ప్రథమ, ద్వితీయ) విద్యార్థులు హాజరుకానున్నారు.



ప్రాక్టికల్స్ పరీక్షలకు సంబంధించి ల్యాబ్‌లో ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది

జోగుళాంబ గద్వాల జిల్లాలో 15 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 8,643 మంది విద్యార్థులు హాజరు కానున్నారు.

ఆన్‌లైన్‌లో ప్రశ్న పత్రాలు

ప్రాక్టికల్స్‌కు సంబంధించిన ప్రశ్న పత్రాలు ఇంటర్ బోర్డు ఆన్‌లైన్‌లో పొందుపరచనున్నది. అరగంట ముందుగా సంబంధిత శాఖలకు ఓటీపీ వస్తుంది. ఆ ప్రకారం ప్రశ్న పత్రాన్ని డౌన్‌లోడ్ చేసి ప్రింట్ తీసుకోవాల్సి ఉంటుంది. పరీక్ష నిర్వహణ కోసం డీఈసీని ఏర్పాటు చేశారు. కన్వినర్‌గా డీఐవో అంజయ్య, సభ్యులుగా ఇద్దరు ప్రిన్సిపాళ్లు, ఒక అధ్యాపకుడిని నియమించారు.

విద్యార్థులు ఒత్తిడికి గురి కావొద్దు



విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో ప్రాక్టికల్స్ చేయాలి. ఒత్తిడికి గురి కావొద్దు. ప్రైవేటు కళాశాలల యజమాన్యాలు కళాశాల ఫీజు చెల్లించలేదని విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దు. ప్రతీ విద్యార్థి ప్రాక్టికల్స్‌కు హాజరయ్యే విధంగా చూడాలి. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవు. ప్రతీ ప్రభుత్వ కళాశాలకు సీసీ కెమెరాల సామాగ్రి పంపిణీ చేశాం.

\- డీఐఈవో ఎర్రం అంజయ్య

ప్రత్యేక పాలనకు ఏడాది

» నిధుల కొరతతో ఇబ్బందులు » గ్రామ పంచాయతీల్లో పరిష్కారం కాని సమస్యలు

అచ్చంపేట, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలనకు నేటితో ఏడాది పూర్తి అయ్యింది. ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి. ఎస్ఎఫ్‌సీ నిధులు కూడా అరకొరగానే మంజూరయ్యాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలోని 20 మండలాల్లో 464 గ్రామ పంచాయతీలున్నాయి. ప్రస్తుతం 146 గ్రామ పంచాయతీలకు మాత్రమే ప్రత్యేక అధికారులున్నారు. మిగతా గ్రామాలకు వారే ఇన్‌చార్జీలుగా వ్యవహరిస్తున్నారు. బీసీ రిజర్వేషన్లు తేలాకే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అప్పటివరకు ప్రత్యేక అధికారుల పాలనే కొనసాగనున్నది. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీలు నిధుల కొరతను ఎదుర్కొంటున్నాయి. కనీసం పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి నెలకొన్నది. పన్నుల వసూలు కూడా అంతంత మాత్రంగానే ఉంది. దీంతో గ్రామాల్లో పారిశుధ్య పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. వీధి లైట్లు మార్చే పరిస్థితి కూడా లేదని ప్రజలు వాపోతున్నారు. అయితే పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న కొందరు ఆశావహులు సొంత డబ్బుతో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. చిన్న సమస్యలను పరిష్కరిస్తున్నారు.



లింగాల బస్టాండ్ సమీపంలో పేరుకుపోయిన చెత్త

త్వరగా ఎన్నికలు నిర్వహించాలి



గ్రామ పంచాయతీ ఎన్నికలను త్వరగా నిర్వహించాలి. ప్రత్యేక అధికారులు గ్రామాలకు సరిగా రావడం లేదు. నిధుల కొరతతో అభివృద్ధి కుంటుపడింది. ప్రభుత్వం స్పందించి గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేయాలి.

\- నాగరాజు, వార్డు మాజీ సభ్యుడు, పెనిమిళ్ల

నిధుల కొరతతో ఇబ్బంది



లింగాల గ్రామపంచాయితీ ప్రత్యేకాధికారిగా గత ఏడాది నవంబర్ 11 నుంచి బాధ్యతలు స్వీకరించాను. నిధుల కొరతో ఇబ్బంది ఎదురవుతోంది. ఏవోగా విధులు నిర్వర్తిస్తూనే, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాను.

\- అనిల్, ఏవో, లింగాల గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి

మార్మోగిన హనుమాన్ నామస్మరణ

» ముగిసిన అభయాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు

» చివరి రోజు పోటెత్తిన భక్తులు



స్వామి వారికి చక్రతీర్థ స్నానం చేయిస్తున్న ధర్మకర్తల మండలి సభ్యులు

ఊర్కొండ, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా, ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట అభయాంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాలు శనివారం ముగిశాయి. ఉత్సవాల్లో చివరి రోజు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండాల్సి వచ్చింది. ఈ సందర్భంగా జైశ్రీరాం, జై హను మాన్ నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. ఉదయం స్వామి వారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చక్రతీర్థ స్నానం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాన్ని హారతులు, మంగళవాయిద్యాల నడుమ దివంగత అర్చకుడు చిరివెళ్లి కృష్ణమూర్తిశర్మ నివాసానికి చేర్చారు. దీంతో బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. బ్రహ్మోత్సవాల్లో అవాంచనీయ సంఘటనలు జరుగకుండా కల్వకుర్తి సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సత్యనారాయణరెడ్డి, అర్చకులు దత్తాత్రేయశర్మ, మహేశ్‌శర్మ, శ్రీనివాసశర్మ, ప్రవీణ్‌శర్మ, కార్యనిర్వహణాధికారి సత్యచంద్రారెడ్డి, సిబ్బంది మారుతీరావు, వరలక్ష్మి, శ్రీశైలం, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.



ఆంజనేయ స్వామి ఆలయంలో సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

నిండు కుండలా ఆర్డీఎస్

వడ్డేపల్లి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : గత పది రోజులుగా ఆర్డీఎస్ కెనాల్‌లో నిండుకుండలా సాగునీరు ప్రవహిస్తోంది. డ్యాం నుంచి నాలుగువేల క్యూసెక్కుల నీరు వస్తుందని ఏఈ శ్రీనివాసులు శనివారం విలేకరులకు తెలిపారు. ఎత్తిపోతల వద్ద 292 మీటర్ల నీరు ఉందని చెప్పారు. ఐదారు రోజులుగా ఇదే ప్రవాహం కొనసాగుతుందన్నారు. ఎలాంటి ఇబ్బందులు పడకుండా పంట పొలాలకు సాగునీరు కట్టుకోవాలని రైతులకు సూచించారు. ఇదే విధంగా మార్చి మొదటి వారం వరకు సాగునీరు ఇస్తే పంటలు గట్టెక్కుతాయని రైతులు అధికారులను కోరుతున్నారు.



డీ-25 ఆర్డీఎస్‌లో నిండుగా ప్రవహిస్తున్న సాగునీరు

55.85% బీసీలు!

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించిన వివరాలతో నివేదికను రూపొందించారు. సమగ్ర కుల సర్వే వివరాల నివేదికను ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు మంత్రివర్గ ఉపసంఘానికి అధికారులు అందజేయనున్నారు. ఆ నివేదికపై ఉపసంఘం అధ్యయనం చేయనుంది. 5న రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. ఆ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై చర్చించి, నిర్ణయం తీసుకోనున్నారు. అదే రోజు మధ్యాహ్నం ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి, బీసీల రిజర్వేషన్లపై ఒక తీర్మానం చేసి.. దాన్ని కేంద్రానికి పంపనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచుతామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఆ మేరకు బీసీల రిజర్వేషన్లను పెంచేందుకు సర్కారు కసరత్తు చేస్తోంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని గతంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ మేరకు రాష్ట్రంలో 50 శాతం రిజర్వేషన్లు మించకుండా, న్యాయపరమైన సమస్యలు లేకుండా ఉండేలా ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. కాగా, మార్చి 20 నాటికి రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలను పూర్తిచేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఆ దిశగా పంచాయతీరాజ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపడుతున్నారు. మరోవైపు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఎన్నికల నిర్వహణకు అవసరమైన కార్యాచరణ చేపడుతోంది. కుల సర్వే నివేదిక ప్రభుత్వానికి చేరనుండడంతో ఎన్నికల అంశం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

బీసీ కమిషన్.. కుల సర్వే ఆధారంగా రిజర్వేషన్..



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి, చిత్రంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి, సీతక్క, రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పొన్నం, సురేఖ, ఉత్తమ్, జూపల్లి, కోమటిరెడ్డి, ఎమ్ బలయ్య

తెలంగాణ ఏర్పాటైన తర్వాత అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే పేరుతో సర్వే చేపట్టింది. దాని ప్రకారం 2014లో బీసీలు 51శాతం, ఓసీలు 21, ఎస్సీలు 18, ఎస్టీలు 10 శాతం ఉన్నట్టు తేలింది. కానీ, ఈ సర్వేను అధికారికంగా విడుదల చేయలేదు. మళ్లీ 10 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇటీవల సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో కులం, మతం సహా అన్ని వివరాలను సేకరించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో ఎంతమేర రిజర్వేషన్లను కల్పించాలనే అంశంపై ప్రభుత్వం ఈ సర్వేను వినియోగించుకోనుంది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో బీసీల రిజర్వేషన్ల ఖరారు కోసం సర్కారు బీసీ కమిషన్‌తో పాటు, ప్రత్యేక కమిషన్‌ను కూడా ఏర్పాటు చేసింది. ప్రత్యేక కమిషన్ కూడా బీసీల రిజర్వేషన్లపై లోతుగా అధ్యయనం చేసింది. త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు తెలిసింది. సర్వే వివరాలు, ప్రత్యేక కమిషన్ సూచనలను పరిగణనలోకి తీసుకొని.. స్థానిక ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లపై సర్కారు నిర్ణయం తీసుకోనుంది.

మంత్రులతో సీఎం భేటీ..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం అందుబాటులో ఉన్న మంత్రులు, ఉన్నతాధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్లో భేటీ అయ్యారు. బీసీలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై చర్చించారు. సమావేశం అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ మీడియాతో మాట్లాడారు. పొన్నం మాట్లాడుతూ.. సమగ్ర కుటుంబ సర్వే, బీసీ కులగణనపై శాసనసభలో తీర్మానం చేసి, ప్రక్రియను పూర్తి చేశామని చెప్పారు. కులగణన కార్యరూపం దాల్చే అంశంపై సీఎం చర్చించారని తెలిపారు. దీంతోపాటు ఎస్సీ వర్గీకరణపై సబ్‌కమిటీ తీసుకున్న నిర్ణయాలపైనా చర్చించామన్నారు. ఈ నెల 5న సబ్ కమిటీ ఇచ్చిన నివేదికను క్యాబినెట్ ముందు పెడుతున్నారని, అదే రోజు శాసనసభలో చర్చించి ప్రజాస్వామ్య యుతంగా ముందుకు తీసుకెళతామని చెప్పారు.

వర్గీకరణపై త్వరలో నివేదిక: రాజనర్సింహ

సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన రెండు గంటల్లోనే ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన చేశామని, వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. దీనిపై ఇప్పటికే సానుకూలంగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గ ఉపసంఘం వేశారన్నారు. ఉపసంఘం సూచన మేరకు ఏకసభ్య కమిషన్‌ను నియమించామని.. ఈ కమిషన్ త్వరలో నివేదిక ఇవ్వబోతోందని తెలిపారు. దానిపై మంత్రివర్గంలో చర్చించి, అసెంబ్లీలో ప్రవేశపెడతామని చెప్పారు.

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు

వరుడు కావలెను



★ అర్జవైశ్య /22y & 24y & 25y & 27y & 29y & 31y & 32y & 34y & 35y & 37y & 38y & 39y & 40y & 42y & 44y & 45y & 47y & 49y & 51y & 52y & 54y & 56y & 58y & 59y / జి.సుబ్రహ్మణ్యం "మా పేట" (Since 1996):PH/WA:9291503949 AJH-003017

★ 55y / రెండవ పెళ్ళి / విడో / Fair / Govt. Job/ పిల్లలు లేరు / సొంత ఇల్లు రెంట్/ ఎలాంటి బాధ్యతలులేని ఏకైక వధువుకు వరుడు కావలెను. (కులఅస్తి పట్టింపు లేదు) ఫోన్ : 7995376608 AJH-003017

★ 63y / రెండవ పెళ్ళి / విడో / ఫెయిర్ / Govt.Rtd / పిల్లలు లేరు / సొంత ఇల్లు రెంట్ / సొంత వ్యవసాయ భూమి / ఎలాంటి బాధ్యతలులేని అందమైన ఏకైక వధువుకు వరుడు కావలెను. (కుల/అస్తి పట్టింపు లేదు) ఫోన్ : 9030858258 AJH-003016

★ రజక / 44y / 5'2" / 2వ పెళ్ళి / విడో / డిగ్రీ / ప్రైవేట్ జాబ్ / 1 డాటర్ / అందమైన వధువుకి (40-50) సం.ల లోపు వరుడు కావలెను. (నో బ్రోకర్స్) ఫోన్ : 6304532708 AJH-002785

★ కుల అస్తి పట్టింపు లేదు / చౌదరి / లేట్ మ్యారేజ్ / డాక్టర్ / ఫెయిర్ / రేడియాలజిస్ట్ / 41y / 5'6" / వెల్ సెటిల్డ్‌ఫ్యామిలీ / మంచి అస్తి గల వధువుకు వరుడు కావలెను. వాట్సాప్: 9703046485 AJH-002785

★ కుల అస్తి పట్టింపు లేదు / చౌదరి /43y / 5'6" / విడో / ఫెయిర్ / కార్డియాలజిస్ట్ / వెల్ సెటిల్డ్‌ఫ్యామిలీ / మంచి అస్తి గల వధువుకు వరుడు కావలెను. వాట్సాప్: 7285934589 AJH-002785

★ కమ్మ /29y / 5'4" / MS (IT) S.W.E.H1B, 100K P/A ★ 31y / 5'5" / Fair / MS (CS) S.W.E./ H1B, (1-40) 123K P/A U.S.A./కమ్మ వరుడు కావలెను. ఫోన్ : 8019658575 AJH-002905

★ రజక / CA / C. Govt. Asst. మేనేజర్ / మిధాని / మంచి జీతము / 5'4" ఎత్తు / 25 సం.ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 6305007091 AJH-15423

★ SC మాల / M.Tech, NIT / Govt. Asst. ఇంజనీర్ / TSPDCL /మంచి జీతము / 5'4" ఎత్తు / 27 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8897389698 AJH-15423

★ యాదవ / B.Tech, / C.Govt. Jr. ఇంజనీర్ / రైల్వే / మంచి జీతము / 5'5" ఎత్తు / 26 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9618579861 AJH-15423

★ 2వ పెళ్ళి / కుల ప్రసక్తి లేదు / B.A, M.Com.,Govt. బ్యాంక్ ఆఫీసర్ / కెనరా బ్యాంక్ / 5'3" ఎత్తు / 31 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9963757612 AJH-15423

★ రెడ్డి 2nd మ్యారేజ్ / కుల అస్తి పట్టింపు లేదు / వయస్సు:30, Ht:5.4 / సొంత బిజినెస్, అందమైన వధువుకి వరుడు కావలెను. 1st / 2nd అన్ని కులాల & వయస్సుల వారికి సంబంధాలు కలవు. ఫోన్ : 8143011223 AJH-15424

★ 2వ పెళ్ళి: 44 Yrs. ఎంప్లాయి, పిల్లలు లేని, సొంత అస్తి గల వధువుకి వరుడు కావలెను. పిల్లలున్నా 60y వరకు OK. ఫోన్: 9848023736 AJH-15424

★ రెడ్డి విడో / కుల, అస్తి ప్రసక్తి లేదు. /AGE:35 / Qly:B.Com / Pvt. Job గల అందమైన వధువుకి వరుడు కావలెను. All Caste Marraiges Available. ఫోన్: 8121347478 AJH-15424

★ కుల పట్టింపు లేదు / విడో / 50 Yrs / Hyd / Govt. Job / మంచి జీతము, సొంత ఇల్లు / ఎకరాల ల్యాండ్స్, ఆస్తులు గల అందమైన వధువుకి వరుడు కావలెను. ఫోన్: 7093142660 AJH-15424

★ రెడ్డి / విడో / 35 Y / 5.3h / డిగ్రీ సొంత ఇల్లు, పొలం కలిగి పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను (అస్తి కుల పట్టింపు లేదు) మీ ఫోటోలు వాట్సాప్‌లో పంపించండి. ఫోన్: 9885463158 AJH-15424

★ రెడ్డి 2nd మ్యారేజ్ / (కుల/అస్తి) పట్టింపు లేదు. 32 Y / B.Com, Own Business & Lands వధువుకి వరుడు కావలెను. అన్ని వయస్సుల వారికి 1వ, 2వ సంబంధాలు కలవు. ఫోన్: 9030062353 AJH-15424

★ రెండో పెళ్ళి, విడో, 50Yrs, Hyd ఫ్యామిలీ పెన్షనర్ / Own House (Rents) Well Settled ఏ బాదరబందీలేని అందమైన వధువుకి FC/BC వరుడు కావలెను. ఫోన్: 8519803423 AJH-15424

★ కాపు / విడో/ Govt. 2nd మ్యారేజ్ / కుల, అస్తి పట్టింపు లేదు / వయస్సు: 45, కలర్: తెలుపు / సొంత వ్యాపారము కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. ఫోన్: 9676896226 AJH-003014

★ కుల / అస్తి / వయస్సు పట్టింపు లేదు / Govt. Job Age: 43 yrs / Good Salary / ఏ బాదరబందీలేని ప్రభుత్వ ఉద్యోగిని ప్రాధాన్యం. తిరుపతి / చిత్తూరు / చిత్తూరు / అన్నమయ్య జిల్లా యం ప్రాధాన్యత. ఫోన్ నం.8500291151 / DIRECT - NO BROKERS/8500291151 AJH-003014

★ బ్రాహ్మణ / 40yrs / లేట్ మ్యారేజ్ / QUA: DEGREE / PVT. EMPLOYEE, GOOD SALARY / ఫాదర్ మదర్ లేట్. 2ND మ్యారేజ్ ALSO OK. పౌరోహితం ALSO OK. వరుడు కావలెను. ఫోన్:9347422789 AJH-003015

★ బ్రాహ్మణ / 27/5'4"/ QUA: 10TH CLASS / OWN TAILORING / BUSINESS / 2ND మ్యారేజ్ ALSO OK. పౌరోహితం ALSO OK. శాఖ పట్టింపు లేని వరుడు కావలెను. ఫోన్: 9550685714 AJH-003015

★ కుల పట్టింపు లేదు / 42y/Widow / Telangana/ Warangal, Hyderabad / Govt. Employee / Own House & Lands / పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8374476725 AJH-003015

★ కుల అస్తి ప్రసక్తి లేదు / Widow / Andhra / 48y / Family Pensioner / Own Business / One Girl settled / Own House / Agriculture Lands అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9581155315 AJH-003015

★ కుల పట్టింపు లేదు / 55y / Widow / Andhra / Railway Employee / సొంత ఇల్లు / పొలాలు / మంచి జీతం / తిరుపతి, కడప, నెల్లూరు, అనంతపూర్ వారికి ప్రాధాన్యత. వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9989350417 AJH-003013

★ కుల పట్టింపు లేదు / 45y / Widow / Andhra / Govt. Job / Good Salary / Own House / పిల్లలు లేరు / వయస్సు ప్రసక్తి లేదు / వధువుకు వరుడు కావలెను. (Hyd Ok) / డైరెక్ట్ మీటింగ్ పెట్టబడును. ఫోన్: 7075948409 AJH-003013

★ మున్నూరు కాపు / 26 / డిగ్రీ / 5'3" / సొంత ఇల్లు / ఫాదర్ వ్యవసాయం / బ్రదర్ మ్యారీడ్ / అమ్మాయికి వరుడు కావలెను. ఫోన్: 9100579008 AJH-003013

★ FC / కుల పట్టింపు లేదు / విడో / పొలం / ఇల్లు / ఎలాంటి బాదరబందీలేని వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9985020249 AJH-003013

★ కుల పట్టింపు లేదు / విడో / 57 Y / Govt. HM / రెంట్స్ / లాండ్స్ / మంచి ప్రాపర్టీ గల వధువుకి వరుడు కావలెను. సంప్ర. 8309914671 AJB-826

వధువు కావలెను



★ కుల పట్టింపు లేదు / 32y / రెండవ పెళ్ళి / మగ్గం వర్క్ (ధర్మవరం) వరునికి మొదటి / రెండవ వధువు కావలెను. నో బ్రోకర్స్. డైరెక్ట్- 9885813668 AJH-003016

★ బ్రాహ్మణ, వైదీకి, Dowry ప్రసక్తి లేని, Senior Citizen, Divorcee, Educated, 5 1/2Ft. పొడుగు గల Fair వరునికి ఇంటరెస్ట్ ఉన్న బ్రాహ్మణ వధువు, పిల్లలు ఉన్న Widow అయినా పరవాలేదు. SMS ద్వారా Direct గా సంప్రదించవలెను. No Brokers. Ph: 9398156204 AJH-15425

★ వెన్న, గంగపుత్ర / B.Tech / C. Govt. Asst. మేనేజర్ / SBI బ్యాంక్ / మంచి జీతము / 5'10" ఎత్తు / 28 సం.ల అందమైన వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 9618007652 AJH-15423

★ విశ్వబ్రాహ్మణ / B.Tech / Govt. Asst. ఇంజనీర్ / RWS / మంచి జీతము / 6' ఎత్తు / 29 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 6305007091 AJH-15423

★ కుమ్మరి / B.Tech / C.Govt. ఇన్స్‌పెక్టర్ / పోస్టల్ Dept / మంచి జీతము / 5'10" ఎత్తు / 28 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 9618008271 AJH-15423

★ కుల పట్టింపు లేదు / 36y / ప్రైవేట్ జాబ్ చేయుచున్న వరుడికి 1వ, 2వ / పిల్లలున్నా పర్వాలేదు / బీదరికమైన / ఎలాంటి బాదరబందీలేని సాంప్రదాయ కుటుంబానికి చెందిన వధువు కావలెను. నో బ్రోకర్స్, డైరెక్ట్ : 9052882957 AJH-002905

★ పద్మశాలి / B.Tech, NIT / Govt. జాబ్ / కస్టమ్స్ ఆఫీసర్ / మంచి జీతము / 6' ఎత్తు / 30 సం.ల వరుడికి తగిన అందమైన వధువు కావలెను. ఫోన్: 8790689274 AJH-15423

★ కమ్మ / 2వ పెళ్ళి /కుల ప్రసక్తి లేదు/ B.Tech / SWE / కాగ్నిజెంట్ / ఏకైక కుమారుడు / మంచి జీతము / 5'8" ఎత్తు / 40 సం.ల పిల్లలు లేని వరుడికి వధువు కావలెను. ఫోన్: 9963757612 AJH-15423

★ వడ్డెర / కుల ప్రసక్తి లేదు/ B.Tech / C. Govt. / స్కేల్-2 ఆఫీసర్ / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / మంచి జీతము / 5'11" ఎత్తు / 29 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 9618579861 AJH-15423

★ SC మాదిగ / ఏకైక కుమారుడు/ M.Tech, ITI / C. Govt. డిజైనింగ్ ఇంజనీర్ / హిందూ ఏరోనాటికల్ / మంచి జీతము / 5'8" ఎత్తు / 28 సం.ల వరుడికి అందమైన వధువు కావలెను. ఫోన్: 8897389698 AJH-15423

★ గౌడ / B.Tech, / Govt. జాబ్ / Asst. ఇంజనీర్ / జెన్‌కో / మంచి జీతము / 5'10" ఎత్తు / 30 సం.ల వరుడికి అందమైన వధువు కావలెను. ఫోన్: 7032058965 AJH-15423

★ 2వ పెళ్ళి / బ్రాహ్మణ / 52y, Crop. కాలేజి లెక్చరర్ / మంచి జీతం / వెల్ సెటిల్డ్ వరునికి వధువు కావలెను. ఫోన్: 9848023736 AJH-15424

★ యాదవ / కురుమ / 30/ MBBS. PG / 5.10 / M.Tech I.I.T / 5.7 / 40L, PA / 30 / 5.10 / MS USA /100K, Guntur, 30 / 5.8 / MDS, Guntur. సంప్ర: 9849306274 AJG-204447

★ బలిజ / 35yrs, డిగ్రీ, జాబ్ - కంప్యూటర్ ఆపరేటర్ @ మెడికల్ ఏజెన్సీ, కరీంనగర్‌లో స్వంత గృహం ఉన్న అబ్బాయికి తగిన వధువు కావలెను. డైరెక్ట్ కాంటాక్ట్ : 9440378427 AJH-003014

★ కుల పట్టింపు లేదు / SC MALA / 50y / 5'7"/ MA / DME / CENTRAL GOVT EMPLOYEE టీచర్ డైవోర్సీ, వరుడికి 40 నుంచి 48 లోపు EMPLOYEE OR UNEMPLOYEE వధువు కావలెను. సంప్ర. : 7382130246 AJH-003014

★ వైశ్య డైవోర్సీ :వయస్సు 56, పిల్లలు లేరు, ఒంటరి మంచి సంపాదన కలిగిన వరునికి వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు, నో బ్రోకర్స్ డైరెక్ట్ సంప్ర: 73862 13167 AJG-2012

★ కోమట్ల అమ్మాయి కావలెను. 1వ, కోమట్ల అబ్బాయి, 36, M.Sc., M.Ed., పార్ట్‌టైమ్ జూ.డి. కాలేజ్, లెక్చరర్, వ్యవసాయం, నల్లగొండ సెల్: 9121325068 AJY_223977

కళ్యాణ వేదిక

★ లక్ష్మీ మ్యారేజ్ బ్యూరో / కేవలం చౌదరి కులస్తులకు మాత్రమే. పెళ్ళి సంబంధాలు చూడబడును. ప్రొ. జాస్తి సైదారావు. ఫోన్ : 9182731506 / 9705588313 AJH-002905

★ Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE / Govt / Doctors / MNC / Matches / Late & 2nd Matches కై సంప్ర: Ph: 9704656103 / 9533608887 (Whatsapp) AJH-003016

★ బ్రాహ్మణ వధూవరుల స్వయంవరం Free Register 13/April 2025న / Kamalanagar Welfare Office, ECIL, Hyd. Ph: 9704656103 / 9533608887 Whatsapp No. AJH-003016

★ కమ్మ చౌదరి మ్యారేజెస్ /హైరేంజ్/ హైక్లాస్ / Engineers & Doctors / ఇండియా మరియు అబ్రాడ్, లేట్, 1st & 2nd సంప్ర:9394002999, Mail:amaravatimatri25@gmail.com AJH-003017

★ సెకండ్ మ్యారేజ్ లకు మాత్రమే. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 9885144375 AJH-003017

★ "MSR మ్యారేజ్ బ్యూరో" / USA సంబంధాలు / IT, డాక్టర్స్ మరియు సీనియర్ సిటిజెన్స్ కోసం సంబంధాలు కలవు. స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్. 9247976631 AJH-002905

★ మాదిగ వివాహ పరిచయ వేదిక, ఆదివారం తేది:9/2/2025, స్థలం: సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 2pm to 6pm హైదరాబాద్. ఫోన్: 9347046175 AJH-002785

★ కుందూరు రమేష్ రెడ్డి ఉచిత వివాహ పరిచయ వేదిక. రెడ్డి కులస్తులకు ఉచితంగా దేశీ/విదేశీ, మొదటి/రెండవ వివాహ సంబంధాలు కుదుర్చబడును. సంప్ర: 8247814207, హన్మకొండ. AJW-27771

★ గత 23 సం॥లుగా మంచి అన్ని కులముల వారి సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, గ్రూప్ ఆఫీసర్స్, అబ్రాడ్, VIP వారికి 1వ, 2వ పెళ్లి సంబంధాలు త్వరగా కుదుర్చబడును. సంప్ర: శ్రీ కళాకర్ రావు, వధువులకు మ్యాచ్‌లు, ఒంగోలు. సెల్: 93921 92193 AJO-211224

★ అన్ని కులాల వారికి, గవర్నమెంట్, ప్రైవేటు, రిటైర్‌మెంట్ అయినవారికి సెకండ్ మ్యారేజ్ సంబంధాలు చూడబడును. సెల్: 7794911019 AJD:207866

గమనిక

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. మీరు జరిపే లావాదేవీలకు ఆంధ్రజ్యోతి పత్రిక బాధ్యత వహించదు.

కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగినసంబంధాన్ని నిర్ణయించుకోండి.

తలంబ్రాలు ప్రకటనల కొరకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు.
9985921380, 9985921386, 9703618806.

V.I.P MATRIMONY
ONLY FOR KAMMA'S
కమ్మ వారి వివాహ సంబంధాలకై ప్రత్యేకముగా నడుపబడుచున్న సంస్థ
8143538383

వధువు కావలెను

★ కమ్మ (DOCTOR): 27 6'1" V.FAIR MD(GM) HYD. 200Cr. ★ 26 5'10" MS (ORTHO) 500Cr. ★ 8143538383

★ కమ్మ (DOCTOR): 28 5'11" MD(DERMA) 600Cr. Seeks Doctor / Engg. Well Settled Business Family Bride ★ 8143538383

★ కమ్మ (USA): 28 5'8" MS $220K 50 Cr. ★ 26 5'11" MS $250K 70 Cr. ★ 8143538383

★ కమ్మ (USA): 26 6'2" V.FAIR MS. Ph.D, $150K 100Cr. Seeks INDIA / USA Bride from Good Family ★ 8143538383

★ కమ్మ (AUS): 27 6'2" MS $150K P.R. 40Cr. ★ 28 5'11" MS $200K CITIZEN 30Cr. ★ 8143538383

★ కమ్మ (INDIA) : 27 6" IIT IIM 50LPA 75 Cr. Seeks Merit Girl From Good Family ★ 8143538383

★ కమ్మ (INDIA): 28 6'2" BE (Bits) IIM 66LPA 20 Cr. Seeks well settled Bride with Good Looking ★ 8143538383

★ కమ్మ (BUSINESS): 25 5'10" MS BUSINESS 500Cr. Hyd Seeks V-Fair Bride From Well Settled Family ★ 8143538383

★ కమ్మ (BUSINESS): 26 5'11" BS (USA) BUSINESS HYD 300Cr. Seeks V.Fair Girl with Settled Family ★ 8143538383

★ కమ్మ (DIVORCE): 26 6'1" MBA BUSINESS 200Cr. Own Pharma Industry Hyd. Seeks 1st/2nd Bride From Good Family. ★ 8143538383

వరుడు కావలెను

★ కమ్మ (INDIA): 24 5'5" V.FAIR MBA (IIM) 52LPA 50Cr. ★ 26 5'6" V.FAIR CA 30 LPA 20Cr. ★ 8143538383

★ కమ్మ (INDIA): 23 5'4" V.FAIR BE (IIT) 45LPA 30Cr. ★ 25 5'7" V.FAIR M.Tech 26LPA 50Cr. ★ 8143538383

★ కమ్మ (BUSINESS): 23 5'5" V.FAIR 5'6" MBA BUSINESS Family Hyd 700Cr. Seeks Well Settled Business Boy ★ 8143538383

★ కమ్మ (BUSINESS): 25 5'4" V.FAIR M.Sc BUSINESS 500 Cr. Seeks Well Settled Boy Job Business ★ 8143538383

★ కమ్మ (BUSINESS): 26 5'3" V.FAIR MS BUSINESS 500 Cr. Seeks Only Business Family Boy. ★ 8143538383

★ కమ్మ (USA): 24 5'6" V.FAIR BE(IIT), MS $220K 70Cr. ★ 25 5'4" V.FAIR BE(Bits), MS $195K 50Cr. ★ 8143538383

★ కమ్మ (USA): 23 5'7" V.FAIR Green Card BS $140K 200Cr. ★ 26 5'8" CITIZEN (US) $100K 100Cr. ★ 8143538383

★ కమ్మ (USA): 24 5'7" MS $100K 100Cr. ★ 23 5'5" MS $120K 8Cr. ★ 8143538383

★ కమ్మ (USA): 23 5'4" MS, BE (NIT) $180K 150Cr. ★ 25 5'8" V.FAIR MS $100K 100Cr. ★ 8143538383

★ కమ్మ (DIVORCE): 24 5'6" V.FIAR IIT MS $220K 40Cr. ★ 26 5'8" V.FAIR BE, MBA 100 Cr. ★ 8143538383

పర్వతనేని (కమ్మ) వివాహ వేదిక

Regd. No. AP-06-17-001- 02477065
పర్వతనేని రామబ్రహ్మం,VJA 9849350056 పర్వతనేని శ్రీకాంత్, HYD 8886664567
గత 30 సం॥లుగా దేశ విదేశీ వధూవరులకు మొదటి & రెండవ (డైవోర్స్) పెళ్ళి సంబంధాలు కుదుర్చుతున్న అగ్రగామి సంస్థ

వధువు కావలెను

కమ్మ: 29 5'10 BE 80L 2cr; 29 5'9 BE 43L 2.5cr; 28 5'10 BE 40L 8cr; 27 5'8 ME 32L 4cr; 28 5'11 BE 20L 2cr; 29 5'7 MS 14L 4cr;

కమ్మ: 32 5'11 MS 18L 5cr; 30 5'9 MBA swe 16.5L 2cr; 29 6' BE 10L 5cr; 34 5'8 MS 24L 5cr; 31 6' BE 16L 6cr; 27 6'1 MS 40L 1.5cr.

కమ్మ: 29 6'2 BE 14L 5cr; 30 5'11 BE 12L(Central..Govt) 2cr; 34 5'8 BE 7L 8cr; 28 5'9 BE 30L 5cr; 29 5'10 cinemato 12L 15cr.

కమ్మ: 34 5'8 BE 30L 4cr; 26 5'6 BE 25L 3cr; 34 5'9 BE 75L 6 cr; 27 5'11 Architecture 12L 5cr; 33 BE 33L 8cr; 27 5'10 BE 15cr.

కమ్మ: 29 5'9 BE 15L 9cr;28 5'9 BE 13L 35cr; 28 5'10 BE 50L 30cr; 27 5'8 ME 3L 50cr; 28 5'9 CA 6L 40cr; 35 5'9 BBA 30L 18cr.

కమ్మ: 32 5'6 CA 16L 50cr;27 5'9 BE 7cr 100cr; 32 6'MS 25L 30cr; 31 6'2 ME 12L 30cr; 35 5'8 MS 8L 13cr; 31 5'10 LLB 60L 60cr;

కమ్మ: 35 5'11 BE 35L 15cr; 35 5'10 BE 24L 5cr; 36 6'1 MS 20L 10 Cr; 31 6' BE 12 20cr; 35 5'9 MS 4cr; 35 5'6ME 20L 2cr;31 5'9 BE 28L 1cr.

కమ్మ: 30 5'9 CA 50L 10cr; 32 6' CA 25L 2cr; 32 5'10 MS 25L 70 Cr; 37 5'8 MBA 50L 40cr; 39 5'11 MCA 32L 5cr; 35 5'8 MCA 10cr;

కమ్మ: 31 5'10 MS $120K 6cr; 28 5'10 MS $80K 40cr; 31 5'9MS $110K 20cr; 30 5'6 MS 1L(Dollar) Austr 12cr;31 5'6 MS $110K 3cr;

కమ్మ: 35 5'10 MS $110K 4cr; 33 6' MS $135K 5cr;36 6'0 MS $ 120K 5cr; 32 5'10 MS 40L 25cr Austra; 28 6'1 MS $150K 60cr;

కమ్మ: 28 5'10 MS $100K 10cr; 31 5'7 MS $115K 5cr; 29 6'1 MS $125K 20cr; 33 5'10 MS $140K 4cr; 30 5'10 MBA pilot (Canada) 10cr;

కమ్మ: 35 5'7 MS $100K 20cr; 29 5'11 MS $130K 8cr; 29 5'9 MS $110K 6cr; 29 6' MS $300K 30cr (Citizen); 29 6'3 MS $120K 3cr;

కమ్మ: 30 6'2 MS $135K 10cr; 32 5'7 MS $130K 30cr; 28 6'0 MS $317K 10cr; 28 5'11 MS $100K 20cr; 30 5'9 MS $130K 15cr;

కమ్మ: 29 5'11 MS (Canada) $ 200K 5cr; 32 6'1 MS $150K 4cr; 27 5'11 MS $100K 10cr; 31 6'2 Doctor psychiatry (Citizen) 25cr; Grooms:35 5'8 MS $110K 10 Cr;

కమ్మ: 35 5'9 MS $115K 10cr; 29 6' MS $200K 8cr; 33 5'11 MS $120 K 4cr; 29 5'8 MS $152K 4cr;

కమ్మ: 31 5'10 MS $150K 10cr; 32 6'2 BE (Qatar) 14L 4cr; 32 5'11 MS $180K 30cr; 29 5'9 MS Australia 30L 10cr;

కమ్మ: 29 5'11 MS 7cr $65 AUD; 29 6'1 Cardiology $68K 25cr; 29 6'MS $135K 6cr;29 6'2 IT (Canada) $ 95K, 8cr;

కమ్మ: 31 6' MS $105K 10cr; 29 5'11 MS $150K 10cr; 32 5'10 MS$160K 60cr; 32 5'10 MS $130 K 4cr; 33 6'MS $100K(citi) 10cr;

Divorce: 28 6'2 MA 70L 50cr; 33 5'10 MS $300K 10cr; 39 5'11 MS 36L 8cr; 43 5'10 doctor 24L 8cr; 41 5'11 B.com 30L 25cr;

Divorce: 36 6'1 MS $115K 2½ Cr; 32 6' MS 10L 4cr; 35 6'BE $120K 5cr; 36 6' Arch $150K 30cr; 32 6'2 MS 24L 50cr;

వరుడు కావలెను

కమ్మ: 27 BE 5'6 40L 1cr; 27 5'7 BE 18L 2cr; 31 5'1 BE 25L 4 cr; 29 5'6 BE 7L 10cr; 28 5'4 28 5'5 BE 8L 5cr; 25 5'2 BE 5L 2cr;

కమ్మ: 25 5'10 BE 7L 2cr; 30 5'5 BE 5L 3cr; 30 5'6 BE 3cr; 35 5'9 BE 18L 3cr; 25 5'7 BE 5L 2 cr; 30 5'4 BE 7.5L 1.5cr;

కమ్మ: 25 5'4 BE 70L 9cr; 30 5'4 BE 12L 5cr; 24 5'2 BE 7L 3cr; 20 5'7 BE 5cr; 27 5'4 BE 35L 7cr; 29 5'6 MS 10cr; 24 5'4 BA 5cr;

కమ్మ: 25 5'5 Msc 8L 5cr;27 BE 24L 20cr; 25 5'9 BE 30L 6cr; 24 5'5 BBA 6L 5cr; 30 5'4 ME 18.5L 7cr; 31 5'3 BE 20L 1cr;

కమ్మ: 29 5'7 BE 7cr; 27 5'5 MS 30cr; 27 5'3 BE 40cr; 30 5'9 10cr; 25 5'8 BE 40cr; 27 5'5 ME 25cr; 27 5'3 BE 18L 10cr;

కమ్మ: 26 5'10 BE 7L 15cr;32 5'4 ME 12L 5cr; 34 5'6 BE 30L 2.5cr; 30 5'4 BE 20cr; 28 5'3 MBA 10cr; 30 5'8 BE 12L 7cr;

కమ్మ: 32 5'3 BE 15L 10cr; 30 5'2 MS 60cr; 31 5'7 Msc 10L 10cr; 27 5'5 BE 12L 12cr; 32 5'6 BE 8L 10cr; 28 5'4 MS 18L 10cr;

కమ్మ: 32 5'7 BE 10L 2cr; 285' BE 8cr; 30 5'4 MS 30cr; 26 5'5BE 5L 3cr; 28 5'7 BE 13.5L 3cr; 27 5'7 ½ 7L 3cr; 28 5'2 BE 28L 3cr.

కమ్మ: 28 5'5 MS $100K 5cr; 26 5'2 Msc (UK) 4cr; 30 5'8 MS $110 K 5cr; 26 5'6 MS $110K 10cr; 29 5'9 MBA London 5cr;

కమ్మ: 29 5'10 MS $126K 5cr; 32 5'4 MS $180K 6cr; 30 5'MS Pune 3.5cr; 32 5'7 MS $110K 6cr; 32 5'4 Dental Doctor $285K 5cr;

కమ్మ: 26 5'7 BBM(US) 11cr; 30 5'4 MS $139K 4cr; 32 5'4½MS 10cr; 27 5'9 BE 7L 4cr; 27 5'8 MS $130K 10cr; 31 5'4 MS $100K 2cr;

కమ్మ: 27 5'4 MS 50cr; 26 5'4 MS $10K 2cr; 30 5'6 MS $150K 40 cr; 30 5'5 MS 10cr; 28 5'3 $124K MS 20cr; 30 5'6 MS $160K 30cr;

కమ్మ: 32 5'5 ms$140k 50CR; 30 5'5 MS(Health Infor) 25cr; 29 5'4 Ms $150K 10cr; 28 5'4 MS 70K austr 2cr; 34 5'8 MS $120K 1cr;

కమ్మ: 32 5'3 MS $155K 5cr; 30 5'4 MS $145K 2cr; 28 5'4 MS 10cr; 32 5'3 MS $100K 2cr; 26 5'7 MS $100K 2cr; 27 5'2 MS(Austr) 5cr;

Doctors: 026 5'3 BHMS 5cr; 26 5'9 OBG 10cr; 28 5'7 MD Radiology 12 Cr; 28 5'2½ M.pharm 20cr; 30 5'4 MBBS 3cr; 31 5'8 Msc 1cr;

Doctors: 30 5'0 MD 15cr; 26 5'5 IMR (Citizen) 25cr; 31 5'8 Derm 18L 10cr; 31 5'6 Gen.Medi 18L 7cr; 27 5'5 Anesthesia 5cr;

Doctors: 27 5'5 Anesthesia 5cr; 25 5'4 OBG 20cr; 31 5'6 Deremt 50cr; 35 5'6 Ophthalmology 35L 10cr; 32 5'10 MBBS 24L 10cr;

Doctors: 27 5'5 MBBS 10cr; 29 5'2 OBG 5cr; 30 5'4 MBBS 35cr; 29 5'7 MBBS 12L 5cr; 29 5'6 Gen. Surg 10cr; 29 5'7 Gen. Med 20cr;

Divorce: 37 5'4½ Gynec 15cr; 35 5'5 MS $165K 9cr; 31 5'3 BE$140K 100cr; 30 5'7 BE $100K10cr; 27 5'7 Msc12L 3cr;

Divorce: 32 5'4 Radiology 40cr; 35 52 PGDM 20cr; 37 5'8 $125K 10cr; 35 5'7 MS $140K 10cr; 35 5'7 BE 5L 15cr; 36 5'2 ME 10L 6cr;

శ్రీ శ్రీరస్తు శుభమస్తు మ్యారేజ్ బ్యూరో

(కమ్మాస్ & చౌదరీస్)
ఎ. ప్రభాకర్: 9100404026/9866619191
ప్రొఫైల్స్: డాక్టర్స్ / సాఫ్ట్‌వేర్స్ / బిజినెస్ / గవర్నమెంట్ / సివిల్స్ / B.Tech / M.Tech/ MBA / MCA / MS / ఇండియా & అబ్రాడ్ 1వ, 2వ సంబంధాలు కలవు.

వధువు కావలెను

★ కమ్మ డాక్టర్ : 1991 / 5'10" / DM Oncology / 200 Cr. Share Property / well settled family గల వరుడికి Good Looking డాక్టర్ or సాఫ్ట్‌వేర్ వధువు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ : 1994 / 6'1" / MS UK / 1000 Cr. ప్రాపర్టీ గల వరుడికి well settled వధువు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ USA : 1993 / 5'10" / MS ENGG / HIB/ 50 Cr. ప్రాపర్టీ గల వరుడికి USA or India వధువు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1995 / 6'1" / MBA / 1000 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1991 / 5'10" / IPS/ 100 Cr. ప్రాపర్టీ గల వరుడికి well settled వధువు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1997 / 5'11" / MD/ General Medicine / 200 Cr. ప్రాపర్టీ గల వరుడికి Doctor or Business వధువు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ USA : 1994 / 5'11" / MS Engg/ US Citizen / Only Son / 25 Cr. Property గల వరుడికి USA లో ఉన్న వధువు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ : 1989 / 6 Feet / B.Tech / Own Business / 50 Crs. Share Property గల వరుడికి Software (or) Doctor వధువు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ డాక్టర్ : 1993 / 5'10" /MS Orthopaedics / 25 Crs. Share Property గల వరుడికి డాక్టర్స్ (or) సాఫ్ట్‌వేర్ వధువు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ : 1995 / 5'10" /M.Tech / Only Son / Builder / 250 Cr. Property/ Well settled గల వరుడికి Good Looking వధువు కావలెను. సంప్ర: 9866619191

వరుడు కావలెను

★ కమ్మ : 1995 / 5'7" / B.Tech / MS / Business Family / 70 Cr. Share Property గల వధువుకి Well settled family / ఇండియా (or) USA లో ఉన్న వరుడు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ USA : 1997 / 5'6" / MS Engg/ 100 Cr. Property గల వధువుకి USA (or) India Well Settled వరుడు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1996 / 5'5" / MBA / 100 Cr. Property గల వధువుకి Business (or) Job Well Settled వరుడు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1997 / 5'7" / LLB / 150 Cr. గల వధువుకి Well Settled వరుడు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1996 / 5'5" / MD Dermotology / 100 Cr. ప్రాపర్టీ గల వధువుకి డాక్టర్స్ Or Business వరుడు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1993 / 5'7" / MBA / 80 Cr. ప్రాపర్టీ గల వధువుకి Business or Job వరుడు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ డాక్టర్ : 1997 / 5'7" / MD General Medicine / 20 Cr. Share Property గల వధువుకి MD / MS / DM / MCH డాక్టర్ వరుడు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ డాక్టర్ : 1995 / 5'7" / DM Neurology / 5 Cr. Share Property గల వధువుకి డాక్టర్ వరుడు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ USA : 1996 / 5'4" / B.Tech IIT MBA job in USA / 10 Cr. Property గల వధువుకి USA లో ఉన్న వరుడు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ USA : 1993 / 5'3" / MS Engg / H1B VISA / 50 Crs Property గల వధువుకి USA లో ఉన్న Good Looking వరుడు కావలెను. సంప్ర: 9866619191

శారద వివాహ వేదిక

Mail: saradamatrimony1@gmail.com, website: www.saradaram.com
EXCLUSIVE CHOWDARY COMMUNITY
Hyderabad. Phone: 9849413031

కమ్మ ప్రత్యేకం

వధువు కావలెను

★ కమ్మ ప్రత్యేకం :(USAరెండో పెళ్ళి): 50 Cr USA Doctor 35 / 15 Cr USA Green Card 40 / B.Tech MS 40 Cr / 15 Cr Doctor Canada / 36 B.Tech MS / 45 B.Tech MS USA / 48 B.Tech MS / 38 B.Tech MS / 32 B.Tech MS వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 20 Cr B.Tech MS / 26 IPS / 27Y 10Cr. / 26 MBA IRLAND వరునకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 30 Cr B.Tech 28 / 20 Cr B.Tech IIT 29 / 10 Cr B.Tech 35 / 50 Cr Business 32 / 40 Cr B.Tech MS 31 / 20 Cr B.Tech 25 వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 100 Cr B.Tech MS 26 / 70 Cr MBA 27 / 75 Cr. B.Tech MS USA Citizen వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం :(రెండో పెళ్ళి): 31 B.Tech IIT MS Business Hyderabad 20 Cr / 37 B.Tech 30 Cr Hyd / 40 B.Tech 15 Cr 38L PA Hyderabad / 50 Cr Business 40 Hyderabad / 15 Cr B.Tech 40 Hyderabad రెండో పెళ్ళి వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 40 B.Tech 15 Cr / 43 MSc 50 Cr / 10 Cr B.Tech 24L PA 39 / 15 Cr B.Tech MS 35 / 20 Cr B.Tech MS 33 / 50 Cr B.Tech 30 / 5 Cr B.Tech 29 / 20 Cr B.Tech MBA 25 వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 25 Cr. B.Tech 25 మరియు 50 Cr. B.Tech MS, SWEEDEN 75 Cr. B.Tech MS USA సిటిజెన్ 28 వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం Australia: 20 Cr B.Tech MS 29 PR / 5 Cr B.Tech MS 28 / 2 Cr B.Tech MS 32 / 3 Cr B.Tech MS 30 వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 1 Cr to 500 Cr 24 to 45 B.Tech / M.Tech / MS / CA / PG Doctors India / USA /ఆస్ట్రేలియా U.K. వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 500 Cr. MBBS MD 34 / 100 Cr MBBS MD 25 / 50 Cr MBBS MD Pediatrics / 20 Cr MBBS MD 30 / 15 Cr MBBS MD GS 31 / 20 Cr MBBS MD Pediatrics 29 / 10 Cr MBBS MD GM 35 / 20 Cr MBBS MD Ortho 34 / వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

వరుడు కావలెను

★ కమ్మ ప్రత్యేకం : 15Cr B.Tech 26 / 70Cr Architecture 30 / 50Cr B.Tech MS 25 / 20 Cr B.Tech 25 వధువులకు తగిన వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : రెండవ పెళ్ళి, 40 B.Tech MS Business in India / 20 Cr. 35 B.Tech Hyderabad / 25 Cr. 35 PG Doctor వధువులకు తగిన వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 50 Cr B Tech MS 29/30Cr B.Tech MS 27/100Cr B.Tech MS 29/20Cr B.Tech MS 28/40 Cr B.Tech MS 25 వధువులకు తగిన వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 25 B.Tech MS / 27 B.Tech MS / 29 B.Tech MS / 31 B.Tech MS / 33 B.Tech MS / 35 B.Tech MS వధువులకు తగిన వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 100 Cr. 37 / 70 Cr. 35 / 50 Cr. 39 / 20 Cr. 35 & 37 Doctors. రెండవ పెళ్లి వధువులకు సెటిల్డ్ వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 35 Cr. BDS,MBA 29 UK వధువుకు మరియు 30 Cr. B.Tech MS USA వధువులకు వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 10 Cr 25. B.arch, MS. UK. US/10Cr. BBA.28/ 29.BTech / MS / Amazon, 300k USA. అందమైన యూఎస్. UK. India. Well settled వధువులకి వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : USA డాక్టర్స్ 33 Cardiologist / 29 Neurology / 28 Internal Medicine వధువులకు తగిన వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 25Cr B.Tech MS / 27 / Job Hyd 30 Lacs PA / 35 Cr. BDS MS UK వధువులకు తగిన వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 30Cr B.Tech 28 / 20Cr B.Tech MBA 32 / 20Cr B.Tech 25 / 50Cr MBBS PG Doctor Hyderabad వధువులకు తగిన వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

ఇంటర్వ్యూ..

పదిలో వంద శాతం ఉత్తీర్ణతకు కృషి

- అమ్రాబాద్ ఎంఈవో బాలకిషన్



అమ్రాబాద్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఐదు ఉన్నత పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించడం కోసం ముమ్మరంగా కృషి చేస్తున్నామని మండల విద్యాధికారి బాలకిషన్ తెలిపారు. ఆయన గురువారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలపై మాట్లాడారు.

మండలంలో ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు?

అమ్రాబాద్ మండలంలో ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత, మినీ గురుకుల పాఠశాలలు 43 ఉన్నాయి. వాటిల్లో 4,950 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. సబ్జెక్టు టీచర్ల కొరత కూడా ఏమీ లేదు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి కృషి చేస్తున్నాం.

మధ్యాహ్నం భోజనం పరిస్థితి ఏ విధంగా ఉంది.

మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలవుతోంది. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నాం. ఉదయం ఇంటర్‌వెల్‌లో విద్యార్థులకు రాగిజావ కూడా అందిస్తున్నాం. విద్యార్థులకు సంవత్సరానికి రెండు జతల దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్‌లను అందిస్తున్నాం.

పాఠశాలలకు తాగునీటి సరఫరా ఏ విధంగా ఉంది?

మిషన్ భగీరథ పథకం ద్వారా మండలంలోని వివిధ పాఠశాలలకు తాగునీరు అందుతోంది. వటువర్లపల్లి, వంగరోనిపల్లి, ఎల్మపల్లి, బీకే లక్ష్మాపురంతండా తదితర పాఠశాలలకు నీరు అందకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

న్యూస్ బాక్స్

రైతులకు సీపీఐ, సీపీఎం నాయకుల పరామర్శ

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : తాడూరులో కల్వకుర్తి జాతీయ రహదారి 165/కె సర్వేతో శనివారం ఆత్మహత్యాయత్నం చేసి జిల్లా జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భూ నిర్వాసిత రైతును సీపీఐ, సీపీఎం నాయకులు జిల్లా ఆసుపత్రిని వేర్వేరుగా సందర్శించి పరామర్శించారు. బాధితుని ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారి పేరుతో దళితుల భూమి జోలికొస్తే సహించేది లేదని హెచ్చరించారు. సందర్శించిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.బాల్‌నర్సింహ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హెచ్.ఆనంద్‌జీ, వార్ల వెంకటయ్య, కేశవులుగౌడ్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, జిల్లా ఆర్.శ్రీనివాస్, గీత, కాశన్న, రామయ్య తదితరులు ఉన్నారు.

'గురుకుల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ దరఖాస్తు గడువు పొడిగించాలి'

తెలకపల్లి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : గురుకుల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ అప్లికేషన్ తేదీలను పొడిగించాలని స్వేరోస్ జిల్లా నాయకులు రెడ్డపాకుల శివశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా స్వేరోస్ నాయకులు శనివారం స్థానిక డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మణ్‌ను కలిసి గురుకుల కామన్ టెస్ట్ అప్లికేషన్ తేదీలను పొడిగించి విద్యార్థులు అప్లై చేసుకోవడానికి తగిన సమయం ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు.

పది గొర్రెలు అపహరణ

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని యాపట్ల శివారులోని మారేడుమానుదిన్నె క్రాస్ రోడ్డు సమీపంలో ఆగి ఉన్న గొర్రెల మందపై శుక్రవారం రాత్రి దాడి చేసి పది గొర్రెలను అపహరించుకని వెళ్లారు. లింగాల మండలం అంబటిపల్లి గ్రామానికి చెందిన సింగారం కృష్ణ తమ గొర్రెలను మేపు కోసం మారేడుమానుదిన్నె క్రాస్ రోడ్డు నుంచి రమేష్‌రావు వ్యవసాయ పొలం పక్కన ఉన్న గొర్రెల మందను ఆపుకున్నాడు. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు గొర్రెలను అపహరించుకుని పోయినట్లు బాధితుడు కృష్ణ తెలిపారు. ఈ సంఘటనపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

విద్యార్థుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలి : డీఈవో

కల్వకుర్తి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు మంచి చదువు చెప్పడంతో పాటు విద్యార్థుల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని డీఈవో రమేష్‌కుమార్ అన్నారు. శనివారం సాయంత్రం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కల్వకుర్తి పట్టణంలో కొనసాగుతున్న ఊర్కొండ కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని డీఈవో పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. డీఈవో కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, ఎస్‌వో, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు దైవ భక్తి కలిగి ఉండాలి

కల్వకుర్తి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : ప్రతీ ఒక్కరు దైవ భక్తి కలిగి ఉండాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కాయితీ ఆశాదీప్‌రెడ్డి అన్నారు. మండలం యంగంపల్లి గ్రామ శివారులోని శ్రీసీతారామాంజనేయస్వామి, నవగ్రహ కీర్తి, లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ధ్వజప్రతిష్ట బ్రహ్మోత్సవాలకు ఆయన హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ నిర్వాహకులు సన్మానించారు. నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- స్ప్రింక్లర్ల పంపిణీలో ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట/ అచ్చంపేటటౌన్/ చారకొండ, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో ఉద్యాన, పట్టుపరిశ్రమశాఖ ఆధ్వర్యంలో శనివారం రైతులకు 75 శాతం సబ్సిడీతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 94 మంది రైతులకు స్ప్రింకర్ల యూనిట్‌లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ప్రతీ రైతుకు రైతుభరోసా అందిస్తామని తెలిపారు. కల్వకుర్తి డివిజన్ హార్టికల్చర్ అధికారి మహేశ్వరి, ఏఈవో వంశీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జమ్మికింది బాలరాంగౌడ్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి అంజయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి మహేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ జగన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జైపాల్, మండల యూత్ ప్రసిడెంట్ గణేష్ గౌడ్. ఎన్ఎస్‌యూఐ, ఎస్టీసెల్, మైనార్టీ మండల అధ్యక్షుడు గోరెటి శివ, రవిరాథోడ్, సత్తార్, నాయకులు శంకర్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, నర్సింహారెడ్డి, సురేందర్‌రెడ్డి, సహదేవ్ పాల్గొన్నారు.

సీవీకే కప్ విన్నర్‌గా మన్నెవారిపల్లి టీం

క్రీడల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. జనవరి 24 నుంచి ప్రారంభమైన సీవీకే ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. శనివారం చివరి రోజు జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మాన్నెవారిపల్లి టీం, కర్ణాటక బళ్లారి టీంలు తలబడ్డాయి. బళ్లారి టీంపై మన్నెవారిపల్లి టీం విజయం సాధించింది. మ్యాచ్ విజేతగా నిలిచిన మన్నెవారిపల్లి టీంకు మొదటి బహుమతి ట్రోఫీతో పాటు రూ.5 లక్షల ప్రైజ్‌మనీని ఆయన అందజేశారు. రన్నర్‌గా నిలిచిన బళ్లారి టీంకు రూ.3 లక్షల ప్రైజ్‌మనీని క్రీడాకారులకు అందజేశారు. ఈ టోర్నమెంటు నిర్వహణకు సహకరించిన అనూష ప్రాజెక్టు ప్రైవేటు లిమిటెడ్ అధినేత జలంధర్‌రెడ్డితో పాటు నిర్వాహకులు, మేనేజ్మెంట్‌కు ధన్యవాదాలు తెలిపారు.



రైతులకు స్ప్రింక్లర్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

● అచ్చంపేటలోని జూనియర్ బాలికల కళాశాలలో సీబీఎం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఆయన ప్రారంభించారు. విద్యార్థులు భయంలేకుండా పోటీ పరీక్షల్లో ఉతమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే అన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మునిసిపల్ చైర్మన్ శ్రీనివాసులు, సీబీఎం చారిటబుల్ ట్రస్టు సభ్యులు, కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

- ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : దైవ చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని యంగంపల్లి గ్రామంలో సీతారామాంజనేయస్వామి, నవగ్రహ కీర్తి, లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్ఠ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు ఠాకూర్ బాలాజీసింగ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠ అత్యంత కన్నుల పండుగగా కొనసాగింది.

పీఆర్ఎల్ఐ ద్వారా సాగునీరు

కల్వకుర్తి మండలంలోని యంగంపల్లి, జిల్లెల, మార్చాల గ్రామాలకు పీఆర్ఎల్ఐ ద్వారా సాగునీరందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే నారాయణరెడ్డి తెలిపారు. వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామేశ్వరమ్మ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.



పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

మాజీ ఎమ్మెల్యే గుర్కా పూజలు

యంగంపల్లి గ్రామంలో సీతారామాంజనేయస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠకు మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ హాజరయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. దైవ చింతన అలవర్చుకోవాలని అన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, ఎముక జంగయ్య, పాండుగౌడ్ పాల్గొన్నారు.

ప్రతీ గర్భిణి సురక్షిత మాతృత్వం పొందాలి

- డీఎంహెచ్‌వో కేవీ.స్వరాజ్యలక్ష్మి

బిజినేపల్లి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ప్రతీ గర్భవతి సురక్షిత మాతృత్వం పొందేదిశగా వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కేవీ.స్వరాజ్యలక్ష్మి అధికారులను ఆదేశించారు. మండలంలోని లట్టుపల్లి, బిజినేపల్లి, పాలెం పీహెచ్‌సీలను, మంగనూర్, పాలెం ఆరోగ్య ఉపకేంద్రాలను శనివారం ఆకస్మిక తనిఖీ చేసి టీకీకరణను పర్యవేక్షించి మాట్లాడారు. హైరిస్క్ గర్భవతులను గుర్తించి వారి సురక్షిత మాతృత్వం పొందేలా ప్రణాళికను రూపొందించుకోవాలన్నా రు.

● జిల్లా సెంట్రల్ డ్రగ్ స్టోర్ తనిఖీ : మండలంలోని పాలెంలో పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన జిల్లా సెంట్ర ల్ డ్రగ్ స్టోర్‌ను డీఎంహెచ్ వో ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు, మందుల నిల్వలను పరిశీలించారు. జిల్లాలో ని అన్ని ప్రాథమిక వైద్య కేంద్రాలకు ఎప్పటికప్పుడు మందుల కొరత లేకుండా ప్రణాళిక ప్రకారం మందుల సరఫరా చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవికుమార్, డీపీవో రేణయ్య, జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, ఎంపీహెచ్ ఈవో రాజేష్, వైద్యాధికారులు ఆలో చన, నారాయణ స్వామి, ప్రసన్న ఉన్నారు.



పాలెంలోని జిల్లా సెంట్రల్ డ్రగ్ కేంద్రంలోని మందుల వివరాలను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో కేవీ.స్వరాజ్యలక్ష్మి

ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన

తెలకపల్లి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రాధాన్యత, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దపల్లి పాఠశాలలో ప్రజాప్రతినిధిని ఎన్నుకునేందుకు శనివారం మాదిరి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఎస్. శ్రీవాణి, జి.నందీశ్వరి, ఎం.లింగేశ్వరి, ఎన్.ధనుష్, ఎల్.ప్రవీణ్, పి.జశ్వంత్, పి.చరణ్‌లు పోటీ చేశారు. పీవోలుగా ఎస్.స్వామి, ఎ.యశ్వంత్, ఏపీవోలుగా పి.గీతామాధురి, ఎస్.సురేష్, వోపీవోలు ఎస్.జ్యోతి, ఎ.కృష్ణవేణి, సి.వంశీ, ఎస్.ప్రశాంత్‌లు వ్యవహరించారు. పోలింగ్ అనంతరం 6 రౌండ్ల లెక్కింపు తర్వాత ఎల్.ప్రవీణ్‌కు 69 ఓట్లు, సమీప ప్రత్యర్థి ఎన్.ధనుష్‌కుమార్‌కు 46 వోట్లు వచ్చాయి. 21ఓట్లతో ఎల్.ప్రవీణ్ గెలిచిన ట్లు జిల్లా సైన్స్ అధికారి తల్పునూర్ రాజశేఖర్ రావు ప్రకటించారు. ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, గౌరెడ్డిపల్లి హెచ్ఎం సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు మురళి, చాంద్‌పాషా, శ్రీనివాస్, మల్లేష్, కరుణ, రవి, భాస్కర్, పీడీ భాస్కర్ పాల్గొన్నారు.



ఓటు వేస్తున్న విద్యార్థి

పరిశోధనలతో సమస్యలకు సృజనాత్మక పరిష్కారం

కొల్లాపూర్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : పరిశోధన అంటే కొత్త విషయాలను కనుగొనడం, విశ్లేషించడం సమస్యలకు సృజనాత్మకంగా పరిష్కారాలను వెతకడం అని మహబూబ్ నగర్ ఎంవీఎస్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాల ఆర్థిక శాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ శివప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్థిక శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో, ఇతర విభాగాల సహకారంతో కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ అధ్యక్షతన విద్యార్థులలో పరిశోధన-అభివృద్ధి అనే అంశంపై విస్తృత ఉపన్యాసం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక విద్యార్థి పరిశోధనలో పాల్గొంటే పుస్తకాల పరిమితిని దాటి ప్రత్యక్ష అనుభవంతో నేర్చుకొని, భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్త, ఆవిష్కర్త లేదా ఆలోచనపరుడిగా ఎదుగుతాడని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటయ్య, డాక్టర్ రమేష్ కుమార్, కురుమయ్య, శివుడు, సోఫీ పాషా, విష్ణు, బాలరాజు, మౌనిక, బోధనేతర సిబ్బంది తిరుపతయ్య, వనజ కుమారి, బాలయ్య, మల్లికార్జున్, షేక్ బాషా, విష్ణు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఎం రాష్ట్ర కార్యదర్శిని సన్మానించిన జిల్లా నాయకులు

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): సీపీఎం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన జాన్‌వెస్లీని నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శనివారం హైదరాబాదులోని సీపీఎం కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూల మాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన జాన్‌వెల్లీ సీపీఎం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికవడం హర్షనీయమన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, కె.గీత, దేశ్యానాయక్, ఆంజనేయులు, ఎం.శ్రీనివాసులు, పి.నరసింహ, మల్లయ్య, రామయ్య, మల్లేష్, ఈశ్వర్, అశోక్, పరశురాములు, శివ, తారాసింగ్, బాలస్వామి, లక్ష్మణ్, కాశన్న, మోహన్, భగవంతు, సయ్యద్ సురేష్ పాల్గొన్నారు.



సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీని సన్మానిస్తున్న పార్టీ నాయకులు

ఎక్సైజ్ దాడులు

వెల్దండ, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సిలోనిబండతండా, పోచమ్మతండా, ఎంజీకాలనీ తండా, పోతేపల్లిలో శనివారం కల్వకుర్తి ఎక్సైజ్ పోలీసులు, డీటీఎఫ్ మహబూబ్‌నగర్ స్పెషల్ టీం పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఆయా గ్రామాలలో సుమారు 1000 లీటర్ల నాటుసారా తయారీకి ఉపయోగించే బెల్లం ఊటను, 20 లీటర్ల నాటుసారాను పోలీసులు ధ్వంసం చేశారు. శంకర్ అనే వ్యక్తి బైక్‌పై 10 లీటర్ల సారాను తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. దాడుల్లో సీఐలు వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర‌రెడ్డి, ఎస్ఐలు రాజేందర్, పురుషోత్తంరెడ్డి, సిబ్బంది మహేష్, సిరాజ్, దూద్యా, మాదవి, రుక్యానాయక్ తదితరులు ఉన్నారు.

పాఠశాలలకు చెస్ బోర్డుల అందజేత


వంగూరు, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ మంద రాంరెడ్డి తమవంతుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేయూతనందించారు. మండలంలోని పోల్కంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు గాను రూ.40 వేలతో 120 చెస్ బోర్డులను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు ఎంఈవో మురళీమోహనచారి, రవి ప్రకాష్‌రెడ్డిలు కలిసి అందజేశారు. అంజన్‌రెడ్డి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు

పెంట్లవెల్లి/ ఉప్పునుంతల/ తెలకపల్లి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి) : పెంట్లవెల్లిలోని బసవయ్య తోటలో వెలిసిన అభయాంజ నేయస్వామి ఆలయంలో శనివారం అర్చకులు లోకేష్ ఘనంగా పూజలు నిర్వహించారు. మొదటగా అర్చనలు, పంచామృతాభిషేకం, సింధూర లేపనం, కార్యక్రమాలు నిర్వహించారు.

- ఉప్పునుంతల మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో ఈ నెల 4న శ్రీ అలివేలుమంగ సమేత లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

- తెలకపల్లి మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో ఈ నెల 3వ తేదీ నుంచి బుగ్గ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు దర్శి రాజయ్య, ప్రధాన కార్యదర్శి లక్ష్మణస్వామి తెలిపారు. ఈ నెల 4న రథోత్సవం, 5న దోపోత్సవం జరుగుతాయని తెలిపా రు. జయప్రదం చేయాలని వారు కోరారు.



కల్యాణ మహోత్సవానికి ముస్తాబైన ఆలయం

కేంద్ర బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై పలువురు పలు రకాలుగా స్పందించారు. కొందరు మధ్య తరగతి ప్రజలకు, ఉద్యోగులకు ప్రయోజన కరంగా ఉందని అనగా, మరికొందరు జిల్లాకు మొండి చూపారని అభిప్రాయపడ్డారు. బడ్జెట్‌పై ఎవరు ఏమన్నారంటే..

- కందనూలు, ఆంధ్రజ్యోతి

లాభం చేకూర్చిన కేంద్ర బడ్జెట్

వరుసగా 8వసారి ప్రవేశపెట్టిన 50.65లక్షల రూపాయల కేంద్ర బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయపు పన్ను మినహాయింపును ఎవరూ ఊహించనంతగా రూ.12లక్షలకు పెంచడంతో జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో స్వీట్లు పంచుకుని సంబురం చేసుకున్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బుసిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి వ్యక్తిగత ఆదాయపు పన్ను మినహాయింపు పరిధి 7.50లక్షల రూపాయలు ఉండగా ఈ 2025-26 ఆర్థిక సంవత్సరానికి 8 లేదా 8లక్షల వరకు పెంచవచ్చని భావించామని అన్నారు. ఇంతాగా పెంచడం సంతోషకరం.

- బుసిరెడ్డి సుధాకర్‌రెడి

తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించడం బాధాకరం

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీ తారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా విస్మరించడం బాధాకరమైన విషయం. ప్రధానంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకపోవడం, నంద్యాల, జడ్చర్ల, మునీరాబాద్ డోర్నకల్ నూతన రైల్వేలైన్‌లకు నిధులు కేటాయించక పోవడం విచాకరమైన అంశం. ఉపాధి పథకాన్ని గాని, నూతన ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఎలాంటి పథకాలను ఏర్పాటు చేయకపోవడం శోచనీయం. ఈ బడ్జెట్ ప్రచారానికి తప్ప పేద వర్గాల అభివృద్ధికి ఉపయోగపడేది కాదు.

- ఎం.బాలనరసింహ,
సీపీఐ జిల్లా కార్యదర్శి

కేంద్ర బడ్జెట్‌లో జిల్లాకు మొండిచేయి

కేంద్ర బడ్జెట్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం మరోసారి మొండిచేయి చూపింది. ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన రూ.50,65,345 లక్షల కోట్ల బడ్జెట్‌లో జిల్లాకు చిల్లిగవ్వ కూడా కేటాయించకపోవడం చూస్తుంటే జిల్లా అభివృద్ధి పట్ల బీజేపీకి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుంది. బిహార్ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అధిక నిధులు ఆ రాష్ట్రానికే కేటాయించారు. తెలంగాణ నుంచి ఉన్న కేంద్ర మంత్రులు మహబూబ్‌నగర్ జిల్లా ఎంపీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకురావాలి.

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్థం పర్వతాలు

చేపలవేటకు వెళ్లి వేర్వేరు చోట్ల ఇద్దరి మృతి

తిమ్మాజిపేట/ బల్మూరు, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : వేర్వేరు చోట చేపల వేటకు వెళ్లిన ఇద్దరు వ్యక్తులు చెరువులో పడి మృతి చెందారు. బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా, తిమ్మాజిపేట మండల పరిధిలోని ఆవంచ గ్రామానికి చెందిన ఎల్లికట్ట సత్తయ్య (42) శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో పొలానికి వెళ్లాడు. సమీపంలోని చెరువులో చేపలు పడుతూ ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. పొలానికి వెళ్లిన వ్యక్తి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు శనివారం చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికారు. గట్టు మీద చెప్పులు, దుస్తులు ఉండటం గమనించి, చెరువులో గాలించగా అతడి మృతదేహం లభించింది. ఈ మేరకు భార్య ఎల్లికట్ట అలివేల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

- బల్మూరు మండల పరిధిలోని కొండనాగుల గ్రామానికి చెందిన జోగు మల్లయ్య(45) రెండు రోజుల క్రితం గ్రామ సమీపంలో ఉన్న నాగులకుంటలో చేపల వేటకు వెళ్లి, ఇంటికి తిరిగి రాలేదు. శనివారం ఆయన దుస్తులు, చెప్పులు కుంట గట్టుపై ఉండటాన్ని స్థానికులు గుర్తించి అతడి కుమారుడు గణేష్‌కు, పోలీసులకు తెలిపారు. ఎస్ఐ చాంద్‌పాషా సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీసి, అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య చిట్టెమ్మ, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కారు బోల్తా : ఒకరికి గాయాలు

ఉప్పునుంతల, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : కారు బోల్తా పడి ఒకరికి గాయాలైన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకొంది. గ్రామస్థులు తెలిపిన వివరాలు.. అచ్చంపేటకు చెందిన వసంత టెక్స్‌టైల్స్ యజమాని నాయని శ్రీనివాసులు కల్వకుర్తికి వెళ్లి వస్తుండగా ఉప్పునుంతల మండలం పిర్వటోనిపల్లి స్టేజీ సమీపంలో శ్రీశైలం -హైదారాబాద్ జాతీయ రహదారిపై కారు అదుపు తప్పి బోల్తా పడడంతో గాయాలపాలయ్యాడు. 108 అంబులెన్స్‌లో అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం వెల్దండ యెన్నం ఆసుపత్రికి తరలించిన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం : కేసు నమోదు

నాగర్‌కర్నూల్ క్రైం : జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన శివాజీ(38) అదృశ్యం కావడంతో అతని తమ్ముడు హకీంకారి బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గోవర్ధన్ శనివారం తెలిపారు. వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డుకాలనీలో నివాసముంటున్న శివాజీ మటన్ వ్యాపారం చేస్తున్నాడు. వ్యాపార నిమిత్తం జనవరి 25న ఇంటి నుంచి వెళ్లిన శివాజీ ఇంటికి రాకపోవడంతో బంధువులు చుట్టుపక్కల ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వేధింపులు ఉన్న చోట షీటీం ఉంటుంది

- షీటీం జిల్లా ఇన్‌చార్జి విజయలక్ష్మి

కందనూలు, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : వేధింపులు ఉన్న చోట షీటీం ఉంటుందని షీటీం జిల్లా ఇన్‌చార్జి విజయలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని కుమ్మెర గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం షీటీం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకతాయిలు వేధింపులకు విద్యార్థినులు, మహిళలు గురైతే ధైర్యంగా ముందుకొచ్చి ఫిర్యాదు చేయాలని అన్నారు. ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో, చౌరస్తాలో, మండల, జిల్లా కేంద్రాల్లో షీటీం పని చేస్తుందని బాధితులు 100లేదా 8712657676 నెంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలపాలని ఆమె వివరించారు. కార్యక్రమంలో షీటీం మెంబరు వెంకటయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనుంజయ, ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా రైల్వేలైన్‌కు బడ్జెట్ కేటాయించాలి

- సీపీఐ రాష్ట్ర నాయకులు ఎం.బాలనరసింహ, వార్ల వెంకటయ్య

తాడూరు, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర బడ్జెట్‌లో నాగర్‌కర్నూల్ జిల్లాకు చిరకాల స్వప్నమైన రైల్వేలైన్‌కు అత్యధికంగా బడ్జెట్‌ను కేటాయించాలని, అదేవిధంగా వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనివ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.బాలనరసింహ, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య అన్నారు. తాడూరు మండల పరిధిలోని భలాన్‌పల్లి గ్రామంలో సీపీఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం సీపీఐ జెండాను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, ఏఐటీయూసీ రాష్ట్ర మునిసిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి ఎండి.కుతుబుద్దీన్, సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి దాంగట్ల వెంకటస్వామి, సీపీఐ నాయకులు కొండన్న గౌడ్, నారాయణ, రవి పాల్గొన్నారు.



జెండావిష్కరణ అనంతరం మాట్లాడుతున్న బాలనరసింహ, చిత్రంలో వార్ల వెంకటయ్య

కనుల పండువగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని అప్పాజీపల్లి శివారులో నరసన్నగుట్టపై స్వయంభువుగా వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణాన్ని శనివారం అంగరంగ కనుల పండువగా నిర్వహించారు. వేద పండితులు గంగాధర శర్మ స్వామి వారి శ్రీ లక్ష్మీనరసింహస్వామి శతనామావళి పఠిస్తూ లక్ష పుష్పార్చన జరిపి దీపాలు వెలిగించారు.

● అమ్రాబాద్ : మండల కేంద్రంలోని పోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. ఈనెల 7న నూతన ఆలయ నిర్మాణం కోసం పనులు ప్రారంభించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రాములు గౌడ్, ఉపాధ్యక్షులు తిప్పర్తి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పోల సత్యనారాయణ, కోశాధికారి వడుగుల శ్రీనివాసులు పాల్గొన్నారు.

లక్ష డప్పులు- వేల గొంతుకల పోస్టర్ విడుదల

నాగర్‌కర్నూల్ టౌన్/ కోడేరు, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల7న నిర్వహించ తలపెట్టిన 'లక్ష డప్పులు- వేల గొంతుకలు' కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. శనివారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఆవరణలో ఎంఎస్‌పీ జిల్లా కన్వీనర్ గూట విజయ్ పోస్టర్‌ను విడుదల చేశారు. విజయ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 7న జిల్లాలోని ప్రతీ గ్రామం నుంచి మాదిగలు డప్పులతో హైదరాబాదుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తపల్లి శివప్రసాద్, రాజు, నాగన్న, రమేష్, రాజు, తిరుపతయ్య, మన్యంకొండ, రాములు పాల్గొన్నారు.

- కోడేరులోని శివాలయంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈనెల 7వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే లక్ష డప్పులు-వెయ్యి గొంతుకుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దళిత సంఘాల నాయకులు ఆది సోమనాథ్, ఆది కిరణ్, యాపచెట్టు లాలు కోరారు. రిజర్వేషన్ వర్గీకరణతో 58 మాదిగల ఉపకులాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కొమ్ము భరత్, శ్రీహరి, మిద్దె బాబు, బాలకృష్ణ, ఆది వెంకటేష్, మిద్దె కార్తీక్, ఆది మధు పాల్గొన్నారు.